vivekasamayam2018@gmail.com

TELTEL/2021/80389

# వివేక సమయం

తెలుగు దినపత్రిక

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్

VIVEKA SAMAYAM

వరంగల్ | సంపుటి :5 | సంచిక : 93 | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : 5-00 | Postal Rigistration No.HNK - 50/RNP/2024-2026

https://epaper.vivekasamayam.com/ | ఎడిటర్ : డాక్టర్ వక్కల వెంకట స్వామి | Cell No: 9502203214

## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం



### డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

### మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం



- ఇందులో ఎలాంటి రాజకీయం లేదు
- 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు
- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు

న్యూఢిల్లీ, **వివేక సమయం**

మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు. లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని

మిగతా 2లో

## జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలి

- జనగణనలో వివరాలు నమోదు చేసిన చంద్రబాబు
- ప్రజలు అంతా జనగణనలో పాల్గొనాలని పిలుపు
- ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్వీయ జనగణనలో
- వివరాలను నమోదు చేసుకున్న సీఎం



2లో

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య



- ఏపిలో 25 నుంచి 38కి పెరుగుదల
- డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి
- దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ



## రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటుపై కీలక నిర్ణయం

- ప్రభుత్వ ప్రకటనలకు అనుగుణంగా వచ్చే దరఖాస్తులు మాత్రమే పరిగణన
- స్వచ్ఛందంగా చేసే ప్రతిపాదనలు పరిశీలించబడవు
- మంత్రి సత్యకుమార్ యాదవ్

2లో

## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

- వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే
- దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా
- జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు



హైదరాబాద్, **వివేక సమయం**

తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా-పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు.

ఆరు దశా బ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహో ద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోస

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్లు మహిళల హక్కు



- ఎంతోకాలంగా ఈ బిల్లు పెండింగ్‌లో ఉంది
- గతంలో సమాజ్‌వాది పార్టీ అడ్డుకుంది
- మహిళలకు ఆస్తిలో సమానవాటా ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది
- బిల్లును అనవసర కారణాలతో అడ్డుకోరాదు
- రాజమండ్రి ఎంపి పురందేశ్వరి

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

- బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి
- రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమే
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

వివరాలు 2లో



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామి

### ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మేడిన్ తెలంగాణ' మార్క్

### అమెరికా పెట్టుబడిదారులకు తెలయి చేయండి

### అమెరికన్ నేషనల్ వార్ కాలేజీఆ బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, **వివేక సమయం**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. డ్రోన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా 'నేషనల్ వార్ కాలేజ్' బృందంతో గురువారం మంత్రి సమావేశమయ్యారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో స్కిల్డ్ వర్క్ ఫోర్స్ సిద్ధంగా ఉందని.. 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరిం చారు. అమెరికాతో దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగ స్వామ్యానికి తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. టెక్నాలజీ, రీసెర్చ్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో సహకారాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు

మిగతా 2లో

## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు.మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లుపై

ఢిల్లీ వేదికగా కవిత మాట్లాడుతూ.. 'మహిళ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఒకవేళ డీలిమిటేషన్ పేరుతో తెలంగాణ సీట్ల సంఖ్యను తగ్గిస్తే, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరో ఉద్యమం తప్పదు. మహిళా రిజర్వేషన్లలో కచ్చితంగా బీసీ సబ్ కోటా ఉండాలి. అప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం దక్కుతుంది' అని అన్నారు.ద

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

న్యూఢిల్లీ,ఏప్రిల్16 డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

## రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటుపై కీలక నిర్ణయం

అమరావతి, భీమోదయం: రాష్ట్రంలో ఇబ్బడిముబ్బడిగా నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు నేపథ్యంలో ప్రతి సంవత్సరం వేలాది నర్సింగ్ సీట్లు మిగిలిపోతున్నందున పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకనుంచి రాష్ట్ర అవసరాల దృష్ట్యా నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల మేరకు వచ్చే ప్రతిపాదనల్ని మాత్రమే పరిశీలిస్తామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో నర్సింగ్ విద్యకు సంబంధించిన పలు అంశాల సమీక్షా సమావేశంలో విస్తృత చర్చ అనంతరం మంత్రి ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేశారు.

## పార్టీ కోసం కష్టపడ్డ నేత లోకేశ్

అమరావతి,ఏప్రిల్16 పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ధైర్యంగా ముందడుగు వేసిన నాయకుడు లోకేశ్ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్రం బాగు కోసం ఎక్కడా వెనుకడుగు వేయలేదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒంగోలు మహానాడు నిర్వహణ సహా పార్టీ కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూడటం లోకేశ్ కోఆర్డినేషన్ వల్లే సాధ్యమైందని చెప్పుకొచ్చారు. ఓ ప్రాంతీయ పార్టీని గొప్పగా నడుపుతూ లోకేశ్ అన్ని విధాలా టీడీపీని ముందుకు నడిపిస్తున్నారని మంత్రి కొనియాడారు. కార్యకర్తల సంక్షేమ నిధితో పాటు ఎన్నో కీలక సంస్కరణలకు యువనేత శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇన్సూరెన్స్ పాలసీ కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కోటి మంది సభ్యులతో పార్టీని బలోపేతం చేయటం లోకేశ్ క్రెడిట్ అని మంత్రి అన్నారు. కష్టపడే వారికి తగిన గుర్తింపు ఇస్తూ అహర్నిశలు ప్రజల బాగు కోసం పరితపిస్తున్నారని చెప్పారు. మంత్రిగానూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పెట్టుబడుల స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యా విధానంలో లోకేశ్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## తెలంగాణలో తప్పులతడకగా బిసి గణన

హైదరాబాద్,: తెలంగాణలో నిర్వహించిన కుల గణన గణాంకాలు పూర్తిగా తప్పుల తడకగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీసీల అసలు జనాభాను ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 61 శాతం వరకు ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపిస్తూ వాస్తవాలను వక్రీకరించారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ను ఇప్పటివరకు అమలు చేయలేదని, కులాల వారీగా ఇచ్చిన హామీలు కూడా నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా కేవలం పదవులు ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

(మొదటి పేజీ (తరువాయి)

నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు.మహిళా రిజర్వేషన్ ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు.ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయని వ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి






ఆశాభావం వ్యక్తం చేశారు. ఏరోస్పేస్ రంగం ఏటా సగటున 30 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. ఎగుమతుల్లో 103 శాతం సీఏజీఆర్‌తో తెలంగాణ దూసుకుపోతోంది. రాకెట్ల నుంచి శాటిలైట్ల వరకు అన్ని ఉత్పత్తులపై 'మేడ్ ఇన్ తెలంగాణ' ముద్ర పడుతోంది. ప్రపంచ దిగ్గజ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలు విస్తరించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1500కి పైగా ఎంఎస్ఎంఈలతో తెలంగాణ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదుగుతోంది. 'కాస్ట్ ఎఫెక్టివ్ ఏరోస్పేస్ సిటీ'గా హైదరాబాద్ టాప్ స్థానంలో నిలిచింది. వరుసగా ఐదు సార్లు 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం తెలంగాణ సాధించిన మరో విజయం.

ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా అమెరికా పారిశ్రామికవేత్తల్ని ప్రోత్సహించాలని, ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, ఏరోస్పేస్ కాంపోనెంట్స్, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ టెక్నాలజీ, ఏఐ ఇన్ డిఫెన్స్, శాటిలైట్స్ సిస్టమ్స్ అండ్ అడ్వాన్స్డ్ కమ్యూనికేషన్స్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఇక్కడి అనుకూలతలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. రాకెట్ల తయారీ నుంచి అత్యాధునిక డ్రోన్ల వరకు, యుద్ధ విమానాల విడిభాగాల నుంచి శాటిలైట్ల వరకు... అన్నింటిలోనూ 'మేడిన్ తెలంగాణ' మార్క్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తోందన్నారు. ఈ రంగంలో తెలంగాణ ఏటా 30 శాతానికి పైగా వృద్ధిని రేటును నమోదు చేస్తోందన్నారు. అలాగే... 2024-26 మధ్య కాలంలో ఎగుమతుల్లో 103 శాతం కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్(సీఏజీఆర్) నమోదయ్యిందన్నారు

## మహిళా రిజర్వేషన్లు మహిళల హక్కు

న్యూఢిల్లీ,ఏప్రిల్16: మహిళా రిజర్వేషన్ డిమాండ్ ఎప్పటి నుంచో ఉందని రాజమండ్రి లోక్‌సభ ఎంపీ పురందేశ్వరి అన్నారు. గతంలో చాలాసార్లు బిల్లు పెట్టినా సాకారం కాలేదని, అప్పట్లో సమాజ్‌వాదీ పార్టీ మద్దతివ్వలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా లోక్‌సభలో ఆమె మాట్లాడారు. రాజకీయాల్లో మహిళల పాత్ర పెరిగిందని గ్రహించాలన్నారు. ఈ బిల్లు పాస్ కావడం మహిళల దశాబ్దాల కల. 2023లో మద్దతిచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు మాత్రం కొర్రీలు పెడుతోంది. జనగణన పేరుతో అభ్యంతరాలు చెబుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మొట్టమొదట 1996లో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ మాత్రం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిందని అన్నారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజన 131వ రాజ్యాంగ సవరణ బిల్లులపై జరిగిన చర్చలో పలు విషయాలు వెల్లడించారు. ఈ చారిత్రక బిల్లులకు పూర్తి మద్దతు ప్రకటించిన ఆమె, మహిళా రిజర్వేషన్ల అమలులో గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. ప్రసంగం ప్రారంభంలో ఆమె తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహిళా సాధికారత కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు, మహిళా విశ్వవిద్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వంటి విప్లవాత్మక నిర్ణయాలను ఆయన తీసుకున్నారని సభకు వివరించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్లను కోల్పోతాయన్న ఆందోళనలపై ఆమె స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళిక ప్రకారం, లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచడం వల్ల ఏ రాష్ట్రానికి ఉన్న ప్రస్తుత సీట్లు తగ్గవని భరోసా ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సీట్ల పెంపు ఉండటం వల్ల రాజకీయ సమతుల్యత దెబ్బతినదని, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో బలంగానే ఉంటుందని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం గతంలో తీవ్ర జాప్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు. 1996 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును 2010లో రాజ్యసభ ఆమోదించినా, లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్‌కు మనసు రాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ప్రధాని మోదీ ఈ బిల్లును యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంటే, విపక్షాలు అనవసరపు రాజకీయ కారణాలతో అడ్డుకోవాలని చూడటం సరికాదన్నారు.

## జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలి



అమరావతి, రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఇవాళ ప్రారంభమైంది. se.census.gov.in వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30 తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుని అభివృ ద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగనుందని మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసు కునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

హైదరాబాద్,ఏప్రిల్16: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు.

# ఏడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

**జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్**

హైదరాబాద్ ఏప్రిల్ 16
కమీషనర్, ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ శాఖ మిషన్ డైరెక్టర్ ఎన్.హెచ్.యం. కార్యాలయం ముందు నిరసన చేసి నేషనల్ హెల్త్ మిషన్ పనిచేయు చున్నటువంటి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ 4వ తరగతి ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూపాయలు 15,600 రావాల్సి ఉన్నప్పటికీ కేవలం 10,000 మాత్రమే ఇస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని రామ రాజేష్ ఖన్నా విమర్శించారు. నేడు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటీలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నాలుగో తరగతి ఔట్సోర్సింగ్ కింద పనిచేయుచున్నారని



వీరికి కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు అమలు చేయాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న ఏడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం లో అధికారులు ఈ సంస్థలో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఇందులో కొంత మందికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జీతాలు చెల్లిస్తూ కింది స్థాయికి ఉద్యోగుల మాత్రం వారి పొట్ట కొడుతూ శ్రమదోపిడికి గురిచేయుచున్నారని వారు విమర్శించారు. అనంతరం వినతి పత్రాలను చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాధవి కి, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ పాండురంగ శర్మ కి సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేయడం జరిగింది. చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ పాండురంగ శర్మ మాట్లాడుతూ... నాలుగో తరగతి ఉద్యోగులకు 5 రోజుల్లోపు వేతనాలు వస్తాయని హామీ ఇవ్వడంతో నిరసన విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ నాలుగో తరగతి ఉద్యోగుల గూడెపు ప్రభాకర్ ,పి. కల్పన,బి యాకయ్య, కే. పూర్ణిమ, ఈ. రమాదేవి, ఎం. మోహన్, ఎస్.కె గౌస్ పాషా, కే లక్ష్మి, జి సుమలత, రౌతు నరసింహ తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా సమావేశానికి డాక్టర్ మొగుళ్ల భద్రయ్యకు ఆహ్వానం

సిద్దిపేట, ఏప్రిల్ 16
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలో నిర్వహించనున్న విస్తృత స్థాయి సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్యను జిల్లా నాయకులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో డాక్టర్ భద్రయ్యను లాంఛనంగా కలసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టపరమైన విధానాలు, నియమ నిబంధనల ఆధారంగా పని చేస్తూ, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్న ఎన్హెచ్ఆర్సి కార్యక్రమాలను సిద్దిపేట జిల్లా ప్రజలు హర్షిస్తున్నారని వారు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, భారత రాజ్యాంగం సూచించిన చట్టాలను అనుసరిస్తూ ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు నిర్వహించడం ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కలం, కాగితం ఉంటే ఏ సమస్యనైనా చట్టబద్ధంగా పరిష్కరించుకోవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన అక్షరజ్యోతి మీడియా కు మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలు తెలుసుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో



సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవిగౌడ్, ఇంచార్జి బాగయ్యగారి కార్తీక్ రెడ్డి, జిల్లా నాయకులు నెమలి సుభాష్, ప్రభురాజ్, శంకర్, చందు, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఇటిక్యాల స్వరూప, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వాసం వెంకటేష్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులు బొల్లె తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ, అభివృద్ధి పథకాలపై అవగాహనకు మండల స్థాయి సమావేశాలు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి**
- **రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి**
- **వచ్చే ఏడాది నాటికి సంపూర్ణ క్షయ రహిత జిల్లాగా చేద్దాం**
- **గ్రామాల్లో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి**
- **హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
- **హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం- పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు**



హనుమకొండ ఏప్రిల్ 16
ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి గ్రామ, మండల స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ పథకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, మహిళలకు అందిస్తున్న సేవలపై జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ వివరించారు. ఇతర శాఖల అధికారులు తమ తమ విభాగాలకు సంబంధించిన కార్యక్రమాలను వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.
రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ దశల ప్రకారం ప్రతి వారం బిల్లులు సమయానికి చెల్లిస్తున్నామని చెప్పారు. ఎక్కడా బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని స్పష్టం చేశారు. ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి, ఇందిరానగర్, గుంటూరుపల్లి గ్రామాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 100% ప్రగతి సాధించాయని అభినందించారు. మిగతా గ్రామాలు కూడా అదే విధంగా ముందుకు సాగాలని సూచించారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న చిన్న సమస్యలను సర్పంచులు పరిష్కరించాలని, పంచాయతీల ద్వారా సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు.
అంగన్వాడీ కేంద్రాల్లో 100% విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అవసరమైతే ఖాళీ గదులు ఉన్న పాఠశాలలకు తరలించాలని అన్నారు.
విలేజ్ న్యూట్రిషన్ డే సందర్భంగా గర్భిణీలు, చిన్నారులు, రక్తహీనత సమస్యలు, పోషకాహార లోపం వంటి అంశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం సిబ్బంది కృషితో జిల్లాలో టిబి కేసులు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఎల్కతుర్తిని టిబి రహిత మండలంగా కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం జిల్లాను టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహి ్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి వ్యాప్తి గ్రామాల వరకూ చేరిందని ఆందోళన వ్యక్తం చేస్తూ, సమష్టిగా దాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరిగితే వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.
సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు దుస్తులను కలెక్టర్ పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుకినే సంతాజీ, సర్పంచ్ లావణ్య, జడ్పీ సీఈవో శేషాద్రి, డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, డీఈవో గిరిరాజ్ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, ఏడీఏ ఆదిరెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, తహసీల్దార్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 20 తేదీ దరువు జాతరను విజయవంతం చేయండి

మంత్రి జూపల్లి కృష్ణారావు.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17:
దరువు తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈనెల 20 తారీఖున రవీంద్రబారతి లో జరిగే దరువు జాతరను వేలాదిగా కళాకారులు తరలివచ్చి, విజయవంతం చేయవలసిందిగా టూరిజం మరియు,భాషా సాంస్కృతిక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో, దరువు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న, దరువు రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న,సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు కాజా,పాషా తదితరులు పాల్గొన్నారు.

## వేం.నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన డా.సత్యం శ్రీరంగం.

**రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రముకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.**



కూకట్ పల్లి, ఏప్రిల్ 17:
కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం.నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.పార్లమెంట్ లో తెలంగాణ ప్రజా సమస్యల పట్ల పోరాటం సాగిస్తూ, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడలి పాటుపడాలి.పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం. నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీ లోని,తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు,పెద్దలు వేం. నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి,సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,మరియు తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## బీసీ జన జాగరణ జాతర పోస్టర్ ఆవిష్కరణ

చిన్నకోడూరు మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం



చిన్నకోడూరు, ఏప్రిల్ 16 సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రభురాజ్ ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం, వివిధ కుల సంఘాల సభ్యుల సహకారంతో "మన ఆలోచన సాధన సమితి" నిర్వహించనున్న బీసీ జన జాగరణ జాతర గోడపత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సమితి అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 19న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించనున్న బీసీ జన జాగరణ జాతరను విజయవంతం చేయడానికి ప్రతి బీసీ కులానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఈ జాతర ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.
చిన్నకోడూరు మండల కేంద్రం నుండి అన్ని కుల సంఘాలు ఐక్యంగా పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుడిసె లక్ష్మయ్య మాట్లాడుతూ, జాతరలో భారీ ఎత్తున పాల్గొంటామని, బీసీల ఐక్యతను చాటేలా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంపరి కనకయ్య, గుండు వెంకటేష్, బత్తిని గణేష్, చెరుకు నారాయణ, శ్రీనివాస్, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పొలిట్ బ్యూరో సభ్యులుగా దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎంపిక

## చిత్తూరు ఎంపీకి లభించిన అరుదైన గౌరవం- సేవా ప్రస్థానం నుంచి అత్యున్నత స్థాయికి ఎదుగుదల

చిత్తూరు ఏప్రిల్ 16: రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు తెలుగుదేశం పార్టీ అత్యున్నత నిర్ణయాధికార మండలి అయిన పొలిట్ బ్యూరోలో స్థానం లభించింది. ఈ మేరకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రకటించారు. రాజకీయాల్లో అనూహ్యంగా అడుగుపెట్టి, భారీ మెజారిటీతో ఎంపీగా విజయం సాధించిన దగ్గుమళ్ళకు ఈ పదవి దక్కడం విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయాల్లోకి అడిగిన ఐఆర్ఎస్ అధికారి ఆయన దగ్గుమల్ల ప్రసాదరావు మొదటిసారి చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా పోటీ చేసి భారీ మెజారిటీ గెలుపొందారు. ఆయన 2024 జూన్ 22న లోక్‌సభలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమితుడయ్యాడు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను జిల్లా ప్రజలు ముఖ్యంగా మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పార్లమెంటు వేదికగా ప్రశ్నించారు. మొట్టమొదటిసారిగా పార్లమెంటేరియన్ గా ఎన్నికైనా, తన ప్రతిభ చేత పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మన్ననలు చూరగున్నారు. పార్టీలో పొలిట్ బ్యూరో అనేది అత్యున్నత స్థాయి నిర్ణయక వేదికగా పరిగణించబడుతుంది. పార్టీ విధానాలు, రాజకీయ వ్యూహాలు, ఎన్నికల నిర్ణయాలు వంటి కీలక అంశాలన్నింటినీ ఈ మండలి నిర్ణయిస్తుంది. అలాంటి ప్రతిష్టాత్మక వేదికలో దగ్గుమళ్ల ప్రసాదరావు చోటు సంపాదించడం ఆయన రాజకీయ ప్రస్థానానికి పెద్ద మైలురాయిగా నిలిచింది. దగ్గుమళ్ళ ప్రసాదరావు రాజకీయాల్లోకి వచ్చిన తీరు విశేషమైనది. సుదీర్ఘకాలం ఆదాయపు పన్ను శాఖలో ఉన్నతాధికారిగా సేవలందించిన ఆయన, హైదరాబాద్ నుంచి పూణే వరకు పలు కీలక కేంద్రాల్లో పనిచేశారు. హోదా, ఆర్థికంగా ఎలాంటి కొరతలేని పరిస్థితుల్లోనూ, ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చిన్ననాటి నుంచే సేవాభావం కలిగిన ఆయన, స్వగ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం, లైబ్రరీ ప్రారంభించడం, పేదలకు ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సేవలో మునిగిపోయారు. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేకపోయినా, ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో సేవ చేయాలంటే రాజకీయ రంగమే సరైన వేదిక అన్న భావన ఆయనలో బలపడింది. పార్టీ ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరించిన దగ్గుమళ్ల, చివరికి చంద్రబాబు నాయుడు విజన్‌కి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. మొదట బాపట్ల నుంచి పోటీ చేయాలనుకున్నా, పార్టీ నిర్ణయంతో చిత్తూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీకి దిగారు. చిత్తూరు ఆయనకు కొత్త ప్రాంతం. నాయకులు, ప్రజలు ఎవరూ పరిచయం లేని పరిస్థితుల్లోనే ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే సమస్యలను లోతుగా అధ్యయనం చేసి రూపొందించిన స్పష్టమైన ఎన్నికల ప్రణాళిక ఆయనకు పెద్ద బలమైంది. విద్య, తాగునీరు, పరిశ్రమలు, రైతు సంక్షేమం వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ప్రజల్లోకి వెళ్లడంతో విపరీతమైన ఆదరణ లభించింది. చివరకు ఆయన రెండు లక్షల 20 వేల పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా దగ్గుమళ్ల తన చురుకుదనాన్ని కొనసాగిస్తున్నారు. పార్లమెంట్‌లో చిత్తూరు అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా మామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. టీటీడీ ద్వారా మామిడి గుజ్జు కొనుగోలు చేయాలన్న అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఇదే సమయంలో పాకాల కాట్పాడి రైల్వే లైన్ వేగవంతం, గ్రామీణ రహదారుల నిర్మాణం, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై గట్టిగా వాదించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాల నిర్వహణ, పరిశ్రమల స్థాపన వంటి అంశాలను ముందుకు తెచ్చారు. మహిళా సాధికారత విషయంలో స్వయం సహాయక సంఘాలకు మరింత ఆర్థిక బలం కల్పించాలని పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఇక టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగా దగ్గుమళ్ళ పై మరింత బాధ్యతలు పడనున్నాయి. ఈ మండలి పార్టీకి థింక్ ట్యాంక్ లాంటిది. ప్రభుత్వ విధానాలపై పార్టీ వైఖరిని నిర్ణయించడం, ఎన్నికల వ్యూహాలను రూపొందించడం, ఇతర పార్టీలతో పొత్తులపై తుది నిర్ణయాలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు ఈ కమిటీదే. పార్టీ మేనిఫెస్టో రూపకల్పన



నుంచి రాజకీయ మార్గదర్శకత్వం వరకు ప్రతి అంశంలో పొలిట్ బ్యూరో కీలక పాత్ర పోషిస్తుంది. పార్టీ క్రమశిక్షణను కాపాడటం, జిల్లాల వారీగా పార్టీ బలోపేతానికి మార్గనిర్దేశం చేయడం కూడా ఈ మండలి బాధ్యతల్లో భాగం. ముఖ్యంగా అధినేతకు సలహాలు ఇవ్వడంలో పొలిట్ బ్యూరో కీలకంగా వ్యవహరిస్తుంది. అందువల్ల ఈ కమిటీలో చోటు దక్కడం అంటే పార్టీలో అత్యున్నత గౌరవంగా భావిస్తారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు వంటి కొత్త నాయకుడికి ఇలాంటి ప్రతిష్టాత్మక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ ఆయన పై ఉన్న నమ్మకాన్ని వ్యక్తం చేసినట్టే. రాజకీయాల్లో అనుభవం తక్కువగా ఉన్నప్పటికీ, పరిపాలనా అనుభవం, సేవా దృక్పథం, ప్రణాళికాబద్ధమైన ఆలోచన ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. భారీ మెజారిటీతో గెలిపించిన చిత్తూరు ప్రజలకు కృతజ్ఞతగా, వారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని దగ్గుమళ్ళ ఇప్పటికే ప్రకటించారు.
తాగునీటి సమస్య, నిరుద్యోగం, రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని తెలిపారు. ఇప్పుడీ పొలిట్ బ్యూరో సభ్యత్వం ఆయనకు మరింత రాజకీయ బలం ఇవ్వనుంది. చిత్తూరు వాణిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత బలంగా వినిపించే అవకాశాన్ని కల్పించనుంది. సాధారణ సేవా కార్యక్రమాలతో ప్రారంభమైన దగ్గుమళ్ళ ప్రస్థానం, ఇప్పుడు టిడిపి అత్యున్నత వేదిక వరకు చేరడం ఆయన కృషి, నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

# ఇదేందయ్యా ఇది ... సురుటుపల్లి కన్నా టిటిడి ధరలే మేలన్న..!!

సురుటుపల్లి సత్యవేడు ఏప్రిల్ 16:
నిరుపేదలు, అధికంగా దళితులు ఉండే సత్యవేడు నియోజకవర్గంలో ఉండే వారు సురుటుపల్లి ఆలయంలో వివిధ అభిషేకాలు చేసుకోవడం ఇక కష్టమే. ప్రధానంగా నూతన పాలక మండలి తీసుకున్న నిర్ణయాలు పట్ల శివ భక్తులు ఆగ్రహానికి గురవుతున్నారు ప్రస్తుతమున్న పాలకమండలిలో సభ్యులకు, చైర్మన్ కు కనీస అవగాహన కూడా లేకపోవడం మూలంగా ఆలయ అధికారులు రూపొందించిన అజెండాకు సై సై అని తల ఊపడంతో భక్తజనం మండిపడుతున్నారు బుధవారం పాలకమండలి సమావేశం జరిగింది అందులో పెంచిన ధరలు చూసి.. భక్తులు విస్మయానికి గురవుతున్నారు అంతా మా ఇష్టం... మమ్మల్ని అడిగే వారు ఎవరు..? అనే విధంగా పాలక మండలి తీసుకున్న నిర్ణయాలు తీవ్ర విమర్శలకు దారితీసింది. దాతలు దగ్గరకు వెళ్లి ఆలయ అభివృద్ధి చేయాల్సిన పాలకమండలి టిక్కెట్టు ధరలు పెంచి ఆదాయం పెంచడానికి నిర్ణయాలు తీసుకున్నట్లు ఉందని భక్తులు వాపోతున్నారు . చైర్మన్ దగ్గర నుంచి సభ్యులలో సగానికి పైగా ఉన్నవారు బాగా ఆర్థికంగా కోటీశ్వరుల జాబితాలో ఉన్న వారే అధికం అందువల్ల సామాన్య భక్తులు, పేదల కష్టాలు వారికి తెలియవు, అందువల్లే అన్నిటికి టిక్ కొట్టుకుంటూ ఆమోదముద్ర వేశారని మరో విమర్శ ఉంది. ఇంతవరకు ఈ పాలకమండలి మహాశివరాత్రి ఖర్చు, జమ, దాతల నుంచి వచ్చిన విరాళాలు వంటి విషయాలపై సమీక్షలు చేసినట్లు సమాచారం లేదు అంటే.. అధికారులు పెట్టిన అజెండాకు టిక్కులు కొట్టడమే వీరి పనిగా మారిపోయిందని రుజువు చేశారు..

**పెంచు.. పెంచేశారు..!**

దక్షిణామూర్తి అభిషేకాలు టికెట్టు రూ. 1116 నుంచి రూ.2116 కు పెంచేశారు .శాశ్వత అభిషేక టికెట్ ధర 3000 నుంచి ఏకంగా 10,000 చేశారు. వివాహాలు చేసుకోవాలంటే రూ. రూ.3116



చెల్లించాలి వాటిని ఏకంగా రూ. 5116 చేశారు. ఇక ప్రదోష టికెట్లు రూ. 500 నుంచి వెయ్యికి పెంచడం జరిగిపోయింది. నిత్యం జరిగే రుద్రాభిషేక టికెట్ ధర రూ.516 నుంచి రూ. 1116 కు పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు.

# గ్యాస్ సిలిండర్ వాడకంలో భద్రత అత్యంత ముఖ్యం

**అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్నిమాపక కేంద్రాధికారి**



సత్యవేడు ఏప్రిల్ 16:
గ్యాస్ సిలిండర్ వాడకంలో భద్రత అత్యంత ముఖ్యమని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య అన్నారు.అగ్ని మాపక వారోత్సవాలు భాగంగా గురువారం స్థానిక నేతాజీ రోడ్లో వివిన్ పరమశివం అపార్ట్మెంట్స్ గృహిణిలకు గ్యాస్ సిలిండర్ వాడకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి రాజయ్య మాట్లాడుతూ వంట పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేసుకోవాలన్నారు.ఒకవేళ గ్యాస్ వాసన వస్తే కిటికీలు తెరవాలన్నారు. సిలిండర్‌లో గ్యాస్ ఎంత ఉందో తెలుసుకోవడానికి తడి గుడ్డను సిలిండర్ చుట్టూ చుట్టి 2 నిమిషాల తర్వాత పరిశీలిస్తే ఎండిపోయిన భాగం గ్యాస్ స్థాయిని సూచిస్తుంది అన్నారు. సిలిండర్ మార్చినప్పుడు సబ్బు నీటితో లీకేజ్ ఉందేమో చూసుకోవాలన్నారు. సిలిండర్‌ను ఎల్లప్పుడూ నిటారుగా చల్లని గాలి ఆడే ప్రదేశంలో ఉంచాలన్నారు. నీలం రంగు మంట ఉంటే గ్యాస్ బాగున్నట్లు, పసుపు రంగు ఉంటే గ్యాస్ అయిపోవచ్చని తెలుసుకోవాలన్నారు. వంట పాత్రలపై మూత పెట్టడం,పొడి గిన్నెలను వాడటం ద్వారా గ్యాస్ ఆదా చేసుకోవచ్చని ఆయన వివరించారు.గ్యాస్ వాసన వస్తే వెంటనే రెగ్యులేటర్ ఆపి కిటికీలు, తలుపులు తెరిచి ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్ చేయకూడదన్నారు.

# మీ ఇంటి నుంచే ఇంటి వివరాలు నమోదు చేయండి

**- స్వీయ గణన ప్రక్రియలో భాగస్వాములుకండి**

**-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**





విజయవాడ ఏప్రిల్ 16:
దేశంలో మొట్టమొదటి డిజిటల్ జన గణన తొలిదశలో భాగంగా ప్రారంభమైన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఎస్ఈ)లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ ఇంటి నుంచే సమాచారాన్ని నమోదు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ కోరారు.ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్‌ను ప్రారంభించారు. ఈ స్టాల్ ద్వారా ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్‌పై అవగాహన కల్పించనున్నారు. కచ్చితమైన డేటాతో పాటు కీలకమైన జనగణనలో విస్తృత ప్రజాభాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సౌకర్యాన్ని కల్పించినట్లు వివరించారు. ట్రిజూం://ఒవ.ఎవఅ-ంబం.ప్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ప్రజలు తమ వివరాలనుపొందు పరుచుకోవచ్చన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ వల్ల సమయం ఆదా అవడంతో పాటు కచ్చితమైన డేటా పొందేందుకు వీలుంటుందన్నారు. 34 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిన అనంతరం ప్రివ్యూ చేసుకొని, ఫైనల్‌గా సబ్‌మిట్ చేయాలన్నారు. ఆ సమయంలో హెచ్ అక్షరంతో మొదలయ్యే 11 అంకెల విశిష్ట సంఖ్య (ఎస్ఈ ఐడీ) జనరేట్ అవుతుందని.. భవిష్యత్తులో గణాంక సిబ్బంది (ఎన్యూమరేటర్) వచ్చినప్పుడు ఎస్ఈ ఐడీని వారికి చూపించడం ద్వారా డేటా ధ్రువీకరణ పూర్తవుతుందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 30 వరకు 15 రోజుల అవుట్‌రీచ్ క్యాంపయిన్‌లో భాగంగా ఒక్కోరోజు ఒక్కో వర్గం లక్ష్యంగా స్వీయ గణనపై ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. స్వీయ గణనలో ప్రజలందరూ పాల్గొని జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జేసీ ఇలక్కియ విజయవాడ ఆర్డీవో టీవీ సతీష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి, మెజిస్టీరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.వెంకట రామయ్య, సీపీవో వై.శ్రీలత, సెన్సస్ మాస్టర్ ట్రైనర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15
" పార్లమెంట్ లో తెలంగాణ ప్రజా సమస్యల పట్ల పోరాటం సాగిస్తూ, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడలి పాటుపడాలి – పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ."
పార్లమెంట్ లో నేడు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు,పెద్దలు వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరి

వివేక సమయం
తెలుగు దినపత్రిక
VIVEKA SAMAYAM


# దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

## మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్



అమరావతి,ఏప్రిల్16 భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ టోర్నమెంట్ గెలుచుకుని, మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడే అర్హత సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచారన్నారు. ఈ విజయం భారత మహిళల ప్రపంచ స్థాయి ప్రతిభను మరోసారి నిరూపించిందన్నారు. గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీ బలోపేతం చేసిన పరిపాలన, ప్రజా సేవ నుంచి నారీ శక్తి ప్రయాణం.. భారత అంతరిక్ష యాత్రల్లో రితు కరిధాల్ ప్రదర్శించిన శాస్త్రీయ నైపుణ్యం వరకు విస్తరించిందన్నారు. అలాగే ప్రపంచ బాక్సింగ్ వేదికపై ఆధిపత్యం చెలాయించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన నిఖత్ జరీన్ క్రీడా నైపుణ్యం కూడా.. ఈ సాధికారత ప్రయాణం భారతదేశ రాజ్యాంగ పునాదులలో లోతుగా పాతుకుపోయిందని చెప్పారు. దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి రాజ్యాంగ వ్యవస్థాపక మాతృమూర్తులు ఈ పునాదులను తీర్చిదిద్దారన్నారు. వారి కృషి తరతరాల భారతీయ మహిళలకు న్యాయం, సమానత్వాన్ని అందించిందని పవన్ పేర్కొన్నారు. ప్రతిభకు అవకాశం లభిస్తే మహిళలు నాయకత్వం వహిస్తారని, రాణిస్తారని, దేశాలకు స్ఫూర్తినిస్తారని చరిత్ర చెబుతోందని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నారీ శక్తి వందన అధినియమ్' సవరణ బిల్లు 2026ను ప్రవేశపెట్టారని తెలిపారు. శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా పరిపాలనలో వారికి న్యాయమైన స్థానం కల్పించే దిశగా ఇది చరిత్రాత్మక అడుగుగా నిలుస్తుందన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారత కోసం కేవలం మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ దృఢంగా నిలబడిందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిబద్ధత, సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం పట్ల జనసేనకు ఉన్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. మహిళలే సమాజానికి పునాది అని... కుటుంబాలను పోషించడం నుంచి దేశాన్ని తీర్చిదిద్దడం వరకు వారి పాత్రకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ఒక మహిళ ఉన్నత స్థాయికి ఎదిగితే దేశం కూడా ఉన్నత స్థాయికి ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది కొత్త హక్కులు ప్రసాదించడం కాదని.. మహిళలకు న్యాయబద్ధంగా చెందాల్సిన వాటిని పునరుద్ధరించడమే అని స్పష్టం చేశారు. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను, బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయన్నారు. న్యాయబద్ధమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో ముందుకు సాగాలి అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# వేసవి రద్దీకి అనుగుణంగా రైళ్లు

## అనంత మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రైన్స్

అనంతపురం,ఏప్రిల్16

వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని అనంతపురం మీదుగా యశ్వంతపూర్-జల్పైగురి మధ్య రెండు ట్రిప్పుల ప్రత్యేక రైలు నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. యశ్వంతపూర్-న్యూ జల్పైగురి ప్రత్యేక రైలు (నం. 06567) ఈనెల 17, 24 తేదీల్లో (శుక్రవారాల్లో) యశ్వంతపూర్‌లో ఉదయం 7 గంటలకు బయలుదేరి మూడోరోజు సోమవారం ఉదయం 7 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం.06568) ఈనెల 20, 27 తేదీల్లో (సోమవారాల్లో) న్యూ జల్పైగురి స్టేషన్‌లో ఉదయం 8.30కి బయలుదేరి మూడో రోజైన గురువారం ఉదయం 9.55 గంటలకు బెంగళూరు కంటోన్మెంటు స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుత్తి, డోన్, నంద్యాల, మార్కాపూర్ రోడ్, నరసరావుపేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కొత్తవలస, విజయనడరం, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బాలుగావ్, ఖుద్రా రోడ్, భువనేశ్వర్, కటక్, జాజ్‌పూర్ కెయోంజహార్ రోడ్, భద్రక్, ఖరగ్‌పూర్, అందుల్, డాన్కుని, బర్ధమాన్, బోల్పూర్ (శాంతినికేతన్), రాంపూర్ హట్, న్యూ ఫరక్కా, మాల్డా టౌన్, కిష్ణాగంజ్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు. ప్రయాణికుల రద్దీ నియంత్రణకు యశ్వంతపూర్-సహార్స మధ్య వయా గుత్తి మూడు ట్రిప్పుల ప్రత్యక వీక్లీ రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సహార్స- యశ్వంతపూర్ ప్రత్యేక రైలు (నం. 05551)ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకూ గురువారాల్లో రాత్రి 10.25 గంటలకు సహార్సలో బయలుదేరి రెండు రోజుల తర్వాత శనివారం రాత్రి 10.30కి యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 05552) ఈ నెల 19 నుంచి మే 3వ తేదీ వరకూ ఆదివారాల్లో ఉదయం 7 గంటలకు యశ్వంతపూర్‌లో బయలుదేరి రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం 11 గంటలకు సహార్సకు చేరుతుందన్నారు. ఈ రైలు సిమ్రి భక్తియార్పూర్, మన్సి, ఖగారియా, బెగుసరాయ్, న్యూ బరౌని, కియుల్, ఝూఝా, జసిది, మధుపూర్, చిత్తరంజన్, అశన్‌సోల్, దుర్గాపూర్, బర్ధామన్, డంకుని, ఖరగ్‌పూర్, బేలేశ్వర్, భద్రక్, కటక్, భువనేశ్వర్, ఖుద్రా రోడ్, విజయనగరం, విశాఖపట్టణం, దువ్వాడ, విజయవాడ, గుత్తి, ధర్మవరం, హిందూపురం, యల్హంక స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

# డీలిమిటేషన్‌పై కుట్ర రాజకీయాలు

- ఉత్తరాది దక్షిణాది అంటూ విభజన రేఖలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



కాంగ్రెస్ మరోసారి దేశ విభజనకు కుట్రలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుఆరోపించారు. సౌత్, నార్త్ అంటూ కాంగ్రెస్ పెద్ద కుట్ర చేస్తోందన్నారు. డీలిమిటేషన్‌పై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు పార్టీ కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.గతంలో మహిళా బిల్లు అమలు చేయాలన్న రాహుల్‌గాంధీ.. ఇప్పుడెందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. నార్త్‌లో కాంగ్రెస్ పోయిందని.. త్వరలో సౌత్‌లో కూడా పోతుందంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ ట్రాప్‌లో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు పడరని.. సౌత్ ప్రజలు తెలివైన వారన్నారు. రేవంత్ రెడ్డి నార్త్ సౌత్ డివిజన్ రాజకీయాలు చేస్తున్నారంటూ టీబీజేపీ చీఫ్ మండిపడ్డారు. రీజినల్ పార్టీలు మాట్లాడుతున్నాయంటే ఏదో అనుకోవచ్చు.. కానీ కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీ ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పేర్కొన్నారు. కేరళ కంటే తెలంగాణ జనాభా ఎక్కువ. కేరళలో 20 ఎంపీ సీట్లు ఉంటే.. తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయి. సీఎం రేవంత్ ముందు కేరళలో సీట్లు తగ్గించమని కోరాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా జనాభా ఉన్న రాష్ట్రాల్లో తక్కువ సీట్లు ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ చేయాలని రాహుల్ గాంధీ కొత్త పార్లమెంట్ భవనంలోనే కోరారు. ఇప్పుడు 543 సీట్లలోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిన పాటించలేదని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వితండ వాదం చేస్తున్నారు. జీఎస్‌డీపీ మీద సీట్లు పెంచమనడం సరైంది కాదు. లోక్‌సభలో పెప్పర్ స్ప్రే చేయాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉంది. రాహుల్ గాంధీకి మించి రేవంత్ జాతీయ నాయకుడిగా ఎదుగుతున్నారు. రాహుల్ గాంధీకి సబ్జెక్ట్ తెలియక మాట్లాడటం లేదా? రేవంత్‌కు సబ్జెక్ట్ ఎక్కువ ఉండి మాట్లాడుతున్నారా? డీలిమిటేషన్‌ను ముందు వ్యతిరేకించింది స్టాలిన్. రేవంత్‌రెడ్డి మాత్రమే దక్షిణాది, ఉత్తరాది అని వైషమ్యాలు సృష్టిస్తున్నారు. తెలంగాణలో 50 శాతం సీట్లు పెరిగితే.. యూపీలో 50 శాతం పెరుగుతాయి. దక్షిణాదిలో సీట్లు గతంలోనే తగ్గాయి.. ఇప్పుడు తగ్గుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన సక్రమంగా జరగలేదు. మా గల్లీలో ఎవరి ఇంటికీ ఎన్యూమరేటర్ రాలేదు. ఉత్తరాదిలో కాంగ్రెస్ లేదు.. దక్షిణాదిలో కూడా పోతుంది. దక్షిణాదిలో కాంగ్రెస్ కంటే భాజపాకే ఎక్కువ ఎంపీ సీట్లు ఉన్నాయి. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో లబ్ధి పొందడానికే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ ఎన్నికల తర్వాత పెడితే యూపీ ఎన్నికలు అంటారు.. ఆ తర్వాత పెడితే తెలంగాణ ఎన్నికలు అంటారు. అందుకే వన్ నేషన్ వన్ ఎలక్షన్ వస్తే మంచిదని రామచందర్ రావు అన్నారు.

# పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ ఏర్పాటు

## తేజస్విది మిడిమిడి జ్ఞానం అంటూ సింగిరెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్16 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్-భారత్ విభజన తో పోల్చడం దుర్మార్గమని విమర్శించారు. భారత రాజ్యాంగానికి లోబడి, పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షల ఫలితమని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాటం ఫలితంగా తెలంగాణ సాక్షాత్కరించిందని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. మిడిమిడి జ్ఞానం, అవగాహన లోపంతో బీజేపీ ఎంపీలు తెలంగాణ ఏర్పాటు మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియపై బీజేపీ దాడి చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు.. తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించాలన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ విభజన విషయంలో చేసిన వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య, బీజేపీ పార్టీ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

మరోవైపు.. తెలంగాణపై తేజస్వి సూర్య దాడిని బీఆర్ఎస్ కూడా ఖండించింది. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగానికి అవమానం జరిగిందని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. తెలంగాణ ఎంపీలకు పౌరుషం ఉందా అని ప్రశ్నిస్తూ.. రాష్ట్రాన్ని అవమానిస్తుంటే ఢిల్లీలో ఊడిగం చేస్తున్నారా అని మండిపడ్డారు. 'ఢిల్లీలో డప్పు కొట్టే ఎంపీలకు తెలంగాణ ఆత్మగౌరవం పట్టదా? తేజస్వి సూర్య అజ్ఞానసూర్యుడు. బలిదానాల చరిత్ర తెలంగాణ.. అది నీ బుర్రకెక్కితేనే నోరు తెరువు. మొరిగే ఎంపీలని ఆపండి.. లేదంటే తెలంగాణ గడ్డపై బీజేపీకి అడుగుపెట్టే అర్హత లేదు' అని సూర్య ప్రసంగంపై ఘాటుగా స్పందించారు. అటు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా ఎంపీ తేజస్వి వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా అవమానం జరిగిందని.. తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ సూర్య క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాండ్ చేశారు.

# తేజస్వి ఎంపి సభ్యత్వం రద్దు చేయాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య



హైదరాబాద్,ఏప్రిల్16 పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. తేజస్వి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని, వాటిని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. అలాగే తేజస్వి లోక్‌సభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 'తెలంగాణ డీఎన్ఏ ఉన్న ఎవరైనా తేజస్వి వ్యాఖ్యలను ఖండించాలి. ఈ విషయమై తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు స్పందించడం లేదన్నారు. తేజస్వి సూర్య ఓ తెలివిలేని వ్యక్తి( అంటూ విమర్వలు గుప్పించారు.తెలంగాణ ఏర్పాటుపై ఇంత అజ్ఞానంగా మాట్లాడతారా? రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్నే అవమానిస్తారా.? తేజస్వి రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారు. పోరాటం ద్వారా ఏర్పాటైన తెలంగాణను అవమానించారు' అని పొన్నం పేర్కొన్నారు.

# కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులు




కర్నూలు,ఏప్రిల్16 కర్నూలు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ సిరి పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడి.. ఎమ్మిగనూరు ఆసుపత్రిలో చికిత్స పొందిన నలుగురు క్షతగాత్రులు డిశార్జ్ అయ్యారన్నారు. మిగిలిన వారు.. కర్నూలు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. మంత్రాలయం మండలం చిలకలడోన సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. బొలెరో వాహనం డ్రైవరు నిద్ర మత్తులో ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొనడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు.

# రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కుట్ర

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి జనార్ధన్ రెడ్డి



అమరావతి,ఏప్రిల్16 ప్రతిపక్ష నాయకుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేస్తాడా అంటూ వైఎస్ జగన్‌పై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పరిశ్రమలు రాష్ట్రానికి రాకుండా చేయాలనే ఉద్దేశంతో జువ్వలదిన్నె వద్దకు వెళ్లి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన వారిని లేపేస్తాం, పంపేస్తా, చంపేస్తా' అంటూ జగన్ బెదిరింపులకు దిగుతున్నారని మంత్రి ఆరోపించారు. లూలు వంటి పెద్ద కంపెనీలు కూడా జగన్ దెబ్బకు భయపడి వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జువ్వలదిన్నె ప్రాజెక్టును తన పాలనలో ఎందుకు అమలు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, అయినప్పటికీ ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పెట్టి జగన్ భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజావేదికను కూల్చివేశాడని, పూర్తి కాకముందే ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేయడం గత ప్రభుత్వ అలవాటని విమర్శించారు. సరైన ప్రణాళిక లేకుండా డీపీఆర్‌లు తయారు చేసి పంపించారని, దీంతో అనేక ల్యాండ్ ఇష్యూలు తలెత్తాయని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. తన హయాంలో జువ్వలదిన్నె ప్రాజెక్టు పనులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. పీపీపీ మోడల్‌లో విద్యాసంస్థలపై వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, జగన్ చెప్పిన లెక్కలు తప్పని ప్రజల ముందు నిరూపిస్తామని అన్నారు. మత్స్యకారుల సమస్యలపై స్పందిస్తూ వారి హక్కులను గౌరవిస్తామని, అవసరమైతే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లతో వచ్చి ఇబ్బందులు సృష్టించారని, ఆ బోట్ల స్వాధీనంపై కూడా వివాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. కళ్లు మూసుకుంటేనే మూడేళ్లు అయిపోతాయని చెప్పే జగన్, అయిదేళ్లు కళ్లు మూసుకుని రాష్ట్రాన్ని నాశనం చేశాడని మంత్రి మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ కళ్లు మూసుకుంటే రాజకీయంగా జగన్ కనిపించకుండా పోతాడంటూ బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.ల

## కోటి రూపాయలు అగ్నిమాపక నూతన సేకటాన్ని ప్రారంభించిన - ఎమ్మెల్యే రోషన్.



ఏలూరు జిల్లా ఏప్రిల్ 16 **వివేక సమయం ప్రతినిధి,** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ పరిధిలో అడుగడుగున అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రం సమయంలో జరుగుతున్న ఎండాకాలం రీత్యా ఫైర్ రిస్టెన్స్ అత్యవసర సబ్ డివిజన్ చింతలపూడి పరిధిలో చుట్టూ ప్రక్కల ఉన్న పల్లెటూరు ప్రాంతాలలో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ మరియు అగ్గివల్ల రాసుకుని నుప్పు మంటలు ఎగసిపడే ప్రాంతాలు కావున వెనువటనే స్పందించి మంటలను సైతంఅదుపు చేసే అడ్వాన్స్ కోటి రూపాయల నూతన అగ్నిమాపక శకటాన్ని. చింతలపూడి మున్సిపల్ కార్యాలయం వద్ద జండా ఊపి కొత్త ఫైర్ ఇంజన్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఫైర్స్ ఇంజన్ ఎక్కి మున్సిపల్ కార్యాలయం నుండి ఫైర్ సెంటర్ వరకు ఊరేగింపుగా ప్రజలకు అభివాదం చేస్తూ పట్టణంలో సందడి చేశారు. దశాబ్ద కాలంగా ప్రతినిత్యం మరమత్తులతో కాలం చెల్లిన వాహనంతో ఫైర్ సిబ్బంది పడిన ఇబ్బందులకు కొత్త వాహన రావడంతో కాలం చెల్లింది ఫుల్ స్టాప్ పడింది ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది కుటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



గుంటూరు ఏప్రిల్ 16 రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 17వ తేదీన మంగళగిరి సి.కె.కన్వెన్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ సి.ఎం సాయికాంత్ వర్మ , జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ఏ ఎస్పీ ఏ.టి.వి రవి కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి. రమణ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, డీటీసీ సీతారామిరెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, మంగళగిరి తహసీల్దార్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17, 18 తేదీల్లో నగరంలో పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం.

**కమిషనర్ కె.మయూర్ అశోక్**



గుంటూరు ఏప్రిల్ 16 **వివేక సమయం ప్రతినిధి,**
తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ లో పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకు మరమత్తు పనుల వలన 17వ తేదీ ఉదయం 6 గంటల నుండి హెడ్ వాటర్ వర్క్స్ ఫిల్టరేషన్ పాయింట్ ని పూర్తిగా నిలుపుదల చేయడం జరుగుతుంది
మరమత్తు పనులు 17 ఉదయం నుండి 18వ తేదీ ఉదయం వరకు జరుగుతాయని, 18వ తేదీ సాయంత్రం పాక్షికంగా, 19వ తేదీ ఉదయం నుండి యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపిన కమిషనర్
నెహ్రూ నగర్, శారదా కాలనీ, వసంతరాయపురం, హెచ్.యల్.ఆర్, హనుమయ్య నగర్, స్తంబాలగరువు, శ్యామల నగర్, గుజ్జనగుండ్ల, కోర్టు కాంపౌండ్, ఏ.టి అగ్రహారం, ఏ.యం.సి, హౌసింగ్ బోర్డు, బి.ఆర్ స్టేడియం, ఐ.పి.డి కాలని, నల్లచెరువు, శ్రీనివాసరావు పేట, కే.వి.పి కాలని, రాజీవ్ గాంధీ నగర్, తారకరామ నగర్, రిజర్వాయర్ల పరిధిలోని ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం కల్గుతుంది
నగర ప్రజలకు త్రాగునీటి సరఫరాలో అంతరాయంకు సహకరించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపిన కమిషనర్

# ఏలూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నో డ్రగ్స్ గో హెల్త్ చెప్పిన ఏలూరు యువత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సైకిల్ యాత్ర.



ఏలూరు జిల్లా ఏప్రిల్ 16 **వివేక సమయం ప్రతినిధి,** ఏలూరు ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ సూచనల మేరకు మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు ఈగల్ డిపార్ట్మెంట్ , విబ్రంట్ ఆఫ్ కలాం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర" (తిరుపతి నుండి విశాఖపట్నం వరకు) ఏలూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఏలూరు లోని సి ఆర్ రెడ్డి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు ప్రత్యేక అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం, డ్రగ్స్కు వ్యతిరేకంగా సందేశం పంపుతూ ఏలూరు జిల్లా నుండి సైకిల్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. ప్రధాన అతిథుల సందేశాలు డి.ఎస్.పి. శ్రావణ్ కుమార్ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి, మంచి అలవాట్లు అలవరచుకుని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. యువత తమ భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తును కూడా కాపాడే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏ. ఆవులయ్య
గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు కేవలం ఆసక్తి కారణంగా అలవాటు పడుతున్న విద్యార్థుల జీవితాలు ఎలా దెబ్బ తింటు న్నాయో వివరించారు. ఎన్ డి పి ఎస్ చట్టం కఠినత మరియు దాని ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. ఈగల్ సీఐ యం రవీంద్ర రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ఈగల్ డిపార్ట్మెంట్ చేపడు తున్న ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, వజ్ర ప్రహార్, ట్రైన్ ఆపరేషన్స్, ఆపరేషన్ గరుడ వంటి చర్యలను వివరించారు. అలాగే, ఎక్కడైనా డ్రగ్స్కు సం బంధించిన సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియ జేయాలని సూచిం చారు. ఎఱఎతీఋతం శీట ఋశ్రీఋఎ ఫౌండర్ విజయ్ కలాం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితానికే కాకుండా దేశ భద్రతకూ తీవ్రమైన ముప్పుగా మారు తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం ద్వారా వచ్చే డబ్బు టెర్రరిస్ట్ గ్రూపులకు చేరి, తిరిగి దేశంపై దాడులు చేసే విధంగా నార్కో టెర్రరిజం ప్రోత్సహిం చబడుతుందని హెచ్చరించారు. అందువల్ల విద్యార్థులు ఎప్పుడూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, బాధ్యత గల పౌరులుగా దేశ రక్షణలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈగల్ ఆర్ ఎస్ ఐ బి ఉదయ భాస్కర్ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులచే మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్కు దూరంగా ఉండాలని, సమాజానికి మంచి ఉదాహరణగా నిలవాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.పాండుర ంగారావు అసిస్టెంట్ డైరెక్టర్ (డిసేబుల్డ్ వెల్ఫేర్) రామ్ కుమార్ ఎక్సైజ్ సీఐ జి.ఎస్. కృష్ణ దానరాజు ఈగల్ ఆర్ ఎస్ ఐ ఉదయ భాస్కర్ సి ఆర్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎం.వి.చక్రధర్ రావుఎన్జీవో మానవత మరియు రెడ్ క్రాస్ ప్రతినిధి శ్రీ అజయ్ బాబు మొదల గువారు పాల్గొన్నారు. ఈ సైకిల్ యాత్ర ద్వారా యువతలో మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతా యుతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని నిర్వాహకులు తెలిపారు.

## విద్యుత్ రంగంలో మెరుగైన సేవలు

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ.



వినుకొండ ఏప్రిల్ 16 వినుకొండ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు పేర్కొన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో లో-వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ముఖ్యంగా 29వ వార్డు (హనుమాన్ నగర్) లో నెలకొన్న విద్యుత్ అంతరాయాలను తొలగించేందుకు రెండు నూతన ట్రాన్స్ఫార్మర్లను, అలాగే 17వ వార్డు (పెద్దనాల్సా బజార్) లో ఒక ట్రాన్స్ఫార్మర్ను ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకువచ్చారు.? జీవీ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో భాగంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు. శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.




జగ్గయ్యపేట ఏప్రిల్ 16 **వివేక సమయం ప్రతినిధి,** )అమరావతి ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం పి ఎ సి కమిటీ చైర్మన్ పులపర్తి రా వ ూ ం జ నే య ు ు ల ు ఆధ్వర్యంలో గురువారం అమరావతి వెలగపూడిలోని అసెంబ్లీ భవనాలలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు ఒ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2014-15 రవాణా, రోడ్లు ఒ భవనాల శాఖకు సంబంధించిన ఆడిట్ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా టెండర్ డిస్కౌంట్ మాఫీ కారణంగా జరిగిన అదనపు వ్యయం, అలాగే ఆంధ్రప్రదేశ్ రోడ్డు రంగ ప్రాజెక్ట్కు సంబంధించిన అంశాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కమిటీ పరిశీలించింది. సమావేశంలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించి, ప్రజాధన వినియోగంలో పారదర్శకత మరియు
బాధ్యతాయుత విధానాలు పాటించాల్సిన అవసరాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సూచించారు. బిఈ కార్యక్రమంలో పి ఏ సి కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు.

**జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు.**



అమరావతి ఏప్రిల్ 16
అమరావతి రాష్ట్రంలో ఇవాల్టి నుంచి ప్రారంభమైన స్వీయ జనగణన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన వివరాలను ఆన్లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నారు. హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ ఇవాళ ప్రారంభమైంది. ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేశారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30 తేదీ వరకూ ప్రజలు స్వయంగా ఆన్ లైన్ లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1 తేదీ నుంచి 30 తేదీ వరకూ ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపోందించటం అవసరమని ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.
జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరుగనుందని మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ మొదలవుతుందన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన ఇండ్ల గణన( హౌస్ లిస్టింగ్-హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు.

## ఇంటికి ఇంటికి వాసవి పారాయణం.



జగ్గయ్యపేట, ఏప్రిల్ 16
ఈ నెల 26 న వాసవి జయంతి సందర్భశీ గా జగ్గయ్యపేట పట్టణం లోని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జగ్గయ్యపేట కమిటీ ఆధ్వర్యంలో ఇంటికి -ఇంటికి వాసవి అమ్మ వారి పారాయణం 15-04-2026 నుండి 25-4-26 )వరకు 11రోజులు బుధవారం ఐ వి ఎఫ్ పట్టణ ప్రెసిడెంట్ వీరవల్లి శ్రీనివాసరావు ఇంటినుండి ప్రారంభంచారు. ఈ కార్యక్రమానికి ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు కాకరపర్తి సోమేశ్వర రావు, పేరూరి లక్ష్మి వెంకట నరసింహరావు రావు జిల్లా నేత పెనుగొండ రామకృష్ణ, పట్టణ కార్యదర్శి, కోశాదికారి రాయపూడి రమేష్, కర్లపాటి వెంకటేశ్వర్లు, (కొండ )వైస్ ప్రెసిడెంట్ స్వామి కృష్ణా మూర్తి, జిల్లా నేత వాసా నాగమణి, పేరూరి భాగ్యలక్ష్మి, పట్టణ విభాగం ప్రెసిడెంట్ వీరవల్లి పద్మావతి, కార్యదర్శి, కోశాదికారి రాయపూడి నాగలక్ష్మి, వీరవల్లి ప్రమీల కుమారి, తదితరలు పాల్లోన్నారు.

# అంబేద్కర్ సర్కిల్లో చలివేంద్ర కేంద్రం ప్రారంభం



హిందూపురం ఏప్రిల్16
హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో టిడిపి తాజా మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ సౌజన్యంతో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లోచలివేంద్ర కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరిబాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర రిబ్బన్ కట్ చేసి చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభ సందర్భంగా చల్లని తాగునీరుతో పాటు మజ్జిగ. రస్నా లాంటి పానీయాలు పంపిణీ చేశారు. తొ లు త డాక్టర్ సురేంద్ర చేతుల మీదుగా ప్రజలకు తాగునీటిని అందించారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ పట్టణానికి నిత్యం గ్రామీణ ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుండి ప్రజల విరివిగా విచ్చేస్తుంటారని ప్రస్తుతం వేసవికాలం కావడంతో తాగునీటి కోసం కాస్త ఇబ్బందులు పడుతుంటారని అలాంటి తరుణంలో జనసంచార ప్రాంతాలలోఉచిత చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇంకా రెండు నెలల పాటు వేసవి తాపం తాండవిస్తుందని అలాంటి తరుణంలోచలివేంద్ర కేంద్రాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పట్టణానికి నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్ లో తాజా మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ ఎంతో దృఢ సంకల్పంతో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని పేర్కొంటూ సతీష్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ.రమేష్ కుమార్. టిడిపి నాయకులు అమర్నాథ్. బాచి. డైమండ్ బాబా అజ్మత్. సుమోసినా. కింగ్ షఫీ. కిరోసిన్ బాబా. అన్వర్. జంగాలపల్లి సాయి. బుల్లెటరవి.. మహేంద్ర కుమార్. నరసప్ప. సడ్లపల్లి నాగరాజ్. కొటిపి నాగరాజ్. సిగుపల్లి నాగప్ప. నవీన్ తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్, విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి.

**బాపట్ల ఫైర్ ఆఫీసర్ రామ్ సిద్ధార్థ.**



బాపట్ల, ఏప్రిల్ 16
అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణంలోని పలు నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లలో అగ్నిప్రమాదాల నివారణపై గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాపట్ల జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన గురువారం గ్యాస్ మరియు విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాపట్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జి. రామ్ సిద్ధార్థ మాట్లాడుతూ వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా గృహాలలో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల వాడకం, విద్యుత్ ఉపకరణాల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగే ప్రమాదాలను ఎలా నివారించాలో వివరించారు. అగ్నిమాపక సిబ్బంది అపార్ట్‌మెంట్లలో పర్యటించి, ప్రమాదం జరిగినప్పుడు అనుసరించాల్సిన అత్యవసర మార్గాల గురించి వివరించారు. ప్రమాద నివారణ చర్యలతో కూడిన గోడ పత్రికలను ఆవిష్కరించి, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# నేరస్తుల గుండెల్లో రైళ్లు.

- **బాపట్ల జిల్లాలో భారీ స్థాయిలో 'కార్డన్ అండ్ సెర్చ్'.**
- **210 మంది పోలీసులతో ముమ్మర తనిఖీలు.. 94 వాహనాలు సీజ్**



బాపట్ల, ఏప్రిల్ 16 బాపట్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేర నియంత్రణే లక్ష్యంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పోలీసులు గురువారం భారీ స్థాయిలో 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహించారు. రేపల్లె, బాపట్ల, చీరాల సబ్ డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన ఈ దాడుల్లో మొత్తం 210 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మండూరు గ్రామంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 90 మంది పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 52 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, ఒక కారును సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. చీరాల వన్ టౌన్ పరిధిలోని విజిలిపేటలో డీఎస్పీ ఎం.డి. మోయిన్ పర్యవేక్షణలో 100 మంది సిబ్బంది ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇక్కడ 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల డీఎస్పీ సిహెచ్.చంద్రమౌళి ఆదేశాల మేరకు పర్చూరులోని ఇందిరా కాలనీలో మార్టూరు రూరల్ సీఐ బి.నాగభూషణం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు

అక్కడ 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే 112 నంబర్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## భాష్యం విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర సందర్శన ప్రాయోగిక జ్ఞానమే లక్ష్యం.



బాపట్ల ఏప్రిల్ 16
తరగతి గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో, స్థానిక భాష్యం స్కూల్ విద్యార్థులు బాపట్ల సమీపంలోని కాలా క్షేత్రాన్ని సందర్శించారు. ఏ.ఓ. కిరణ్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో విద్యార్థులు వ్యవసాయ రంగంలోని మెళకువలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆర్చర్డ్‌లో పండ్ల చెట్ల పెంపకం, వివిధ రకాల పంటల సాగు విధానాల గురించి నిపుణులు విద్యార్థులకు వివరించారు. నేల సారాన్ని కాపాడే క్రాపింగ్ ప్యాటర్న్ ప్రాముఖ్యతను వివరించారు. సాంకేతికత - యంత్రీకరణ వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగం వల్ల రైతుల శ్రమ ఎలా తగ్గుతుందో, పని ఎలా సులభతరం అవుతుందో విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. వెర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించిన విద్యార్థులు, సేంద్రియ వ్యవసాయం దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన పొందారు. వ్యవసాయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్లాట్స్‌లో జరుగుతున్న ప్రాక్టికల్ శిక్షణను వీక్షించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో సాగవుతున్న బి.పి.టి రైస్ వేరైటీ సాగు గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "తరగతి గది వెలుపల చేసే ఇటువంటి ప్రయాణాలే నిజమైన జ్ఞానాన్ని అనుభవాన్ని అందిస్తాయి" అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్శనకు సహకరించిన అగ్రికల్చర్ టీం సభ్యులకు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పర్యటన విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల గౌరవాన్ని, ఆసక్తిని పెంపొందించిందని ఆయన పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

**అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి**





న్యూఢిల్లీ,ఏప్రిల్16 దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులు తీవ్రతరం అవుతున్నాయి. వడదెబ్బల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండండి. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగండి. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో కష్టమైన పనులు చేయకండి. లైట్ కలర్ దస్తులు ధరించండి. తరచుగా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి. వడదెబ్బ తగిలితే .. వెంటనే ఆ వ్యక్తిని చల్లని ప్రదేశానికి తరలించండి. నేలపై పడుకోబెట్టండి. నీళ్లలో తడిపిన బట్టను కప్పండి. చల్లని నీళ్లు తాగించండి. నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహారాపదార్థాలను అతడికి తినిపించండి' అని సూచించింది. ఏప్రిల్ 20వ తేదీ వరకు తెలంగాణ, రాయలసీమ, మధ్య మహారాష్ట్ర, మరాత్వాడా, ఉత్తర కర్ణాటక, మధ్య ప్రదేశ్, విదర్భ, ఒడిశా, జార్ఖండ్, వెస్ట్ రాజస్థాన్‌లలో అత్యంత తీవ్రంగా వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో వేడి, పొడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వెల్లడించింది.

## సెల్ఫ్ ఎమ్యూనరేషన్‌లో పాల్గొన్న స్పీకర్

అనకాపల్లి,ఏప్రిల్16 భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 పక్రియలో భాగంగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని తన నివాసంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ పక్రియ పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా గురువారం నుంచి ప్రారంభమైన ఇళ్ల జాబితా, ఇళ్ల గణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఈ పక్రియను పూర్తి చేశారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ 'స్వీయ గణన' అద్భుతమైన అవకాశమన్నారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా కచ్చితమైన వివరాలు నమోదవుతాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ డిజిటల్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నమోదు పూర్తి చేసిన తర్వాత వచ్చే ఐడీ (ఎఆ)ని భద్రపరుచుకోవాలని సూచించారు.

## వడదెబ్బతో కొడుకు మృతి

జోగులాంబ గద్వాల,ఏప్రిల్16 జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అప్పటివరకు కళ్ళముందే తిరిగిన కొడుకు అనంతలోకాలకు వెళ్లగా.. ఆ వార్త విన్న తల్లి గుండె తట్టుకోలేకపోయింది. కొడుకు మరణించిన గంటల వ్యవధిలోనే తల్లి కూడా కన్నుమూసింది. ఈ ఘటన అయిజ మండలం తూముకుంట గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. గ్రామానికి చెందిన కుర్వ మల్లికార్జున్ తీవ్రమైన వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయాడు.

# గ్యాస్, విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల ఫైర్ ఆఫీసర్ రామ్ సిద్ధార్థ



బాపట్ల, ఏప్రిల్ 16
అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా బాపట్ల పట్టణంలోని పలు నివాస ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లలో అగ్నిప్రమాదాల నివారణపై గురువారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాపట్ల జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన గురువారం గ్యాస్ మరియు విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా బాపట్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జి. రామ్ సిద్ధార్థ మాట్లాడుతూ వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా గృహాలలో ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల వాడకం, విద్యుత్ ఉపకరణాల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగే ప్రమాదాలను ఎలా నివారించాలో వివరించారు. అగ్నిమాపక సిబ్బంది అపార్ట్‌మెంట్లలో పర్యటించి, ప్రమాదం జరిగినప్పుడు అనుసరించాల్సిన అత్యవసర మార్గాల గురించి వివరించారు. ప్రమాద నివారణ చర్యలతో కూడిన గోడ పత్రికలను ఆవిష్కరించి, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు కవచం

### -వేటపాలెంలో శక్తి టీం అవగాహన



వేటపాలెం, ఏప్రిల్ 16
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని చీరాల శక్తి టీం సభ్యులు పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డీఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో గురువారం వేటపాలెం క్లాక్ టవర్ సెంటర్ వద్ద శిరోరక్ష – ప్రాణరక్ష' కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి టీం సభ్యులు సిహెచ్. సునీత, బి. ధనలక్ష్మి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు తలకు గాయం కాకుండా హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని హెచ్చరించారు. హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరనే నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. వాహనదారుడు సురక్షితంగా ఇంటికి చేరినప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించి కుటుంబాన్ని రోడ్డున పడేయవద్దని హితవు పలికారు. అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వాహనదారులకు, పోలీసులకు సహకరించిన ప్రజలకు శక్తి టీం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు మరియు వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎన్నికల కమిషనర్‌గా అనిల్ చంద్ర...



అమరావతి ఏప్రిల్ 16
అమరావతి ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా అనిల్ చంద్ర పునేఠా స్థానంలో విజిలెన్స్ కమిషనర్ గా నీరభ్ కుమార్
సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్..
త్వరలోనే గవర్నర్ ద్వారా నియామక ఉత్తర్వులు...

# బాపట్ల మాజీ శాసనసభ్యుడు మంతెన వెంకటరాజు 58 వ వర్ధంతి






అపట్ల ఏప్రిల్ 16
బాపట్ల మాజీ శాసనసభ్యుడు గౌరవనీయులు మంతెన వెంకటరాజు 58 వ వర్ధంతి సందర్భంగా బాపట్ల క్షత్రియ సేవా సంఘం తరపున బాపట్లలోని చీలు రోడ్డు నందు ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు అయినా అల్లుడు జితేంద్ర గారు కూతురు మైనావతి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా బాపట్ల మాజీ శాసనసభ్యులు శ్రీ మంతెన అనంత వర్మ మాట్లాడుతూ బాపట్ల మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి శాసనసభ్యులు వెంకట రాజు అని ఆయన ఎందరో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఆనాటి కాంగ్రెస్ గవర్నమెంట్ హయాంలో పక్కా గృహాలు కూడా నిర్మించడం జరిగిందని నేటికీ ఆయన పేరుతో కాలనీ లు కూడా కొనసాగుతున్నాయని చేసిన సేవా కార్యక్రమాలు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తాతా జయప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గంట అంజి బాబు , జనసేన నాయకులు విన్న కోట సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపిన క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు మంతెన ఆనంద గజపతి రాజు సెక్రటరీ కాకర్లపూడి భాస్కర్ రాజును సేవా సంఘం సభ్యులు గోకరాజు రామకృష్ణరాజు, సంపాటి జయ నాగరాజు, కనకరాజు, నటరాజు, వేగిరాజు హరే రామరాజు, సాగి శ్రీనివాసరాజు, మంతెన విష్ణువర్ధన రాజు మొదలగువారు అభినందించారు ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులు వెంకట రాజు అభిమానులు బాపట్ల ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్ర సందర్శన కాలా క్షేత్రం, బాపట్ల



బాపట్ల ఏప్రిల్ 16 భాష్యం స్కూల్, బాపట్లకు చెందిన విద్యార్థులు ఏ ఓ కిరణ్మయి మేడం ఆధ్వ ర్యంలో సమీపంలోని క్షేత్రాన్ని సందర్శించి, వ్యవసా యం పై ప్రాయోగిక జ్ఞానం పొందారు. ఈ సందర్శనలో భాగంగా, వ్యవసాయ నిపుణులు మరియు మేడం విద్యార్థులకు పలు ముఖ్యమైన అంశాలను వివరించారు. ఆర్చర్డ్‌లో పండ్ల చెట్ల పెంపకం, వివిధ పంటల సాగు విధానాలు గురించి సమగ్రంగా తెలియజేశారు. క్రాపింగ్ ప్యాటర్న్స్ ద్వారా నేల సారాన్ని ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం గురించి వివరించి, అవి రైతుల శ్రమను తగ్గించి పనిని సులభతరం చేస్తాయని చెప్పారు. వెర్మీ కంపోస్ట్ తయారీ విధానం గురించి కూడా వివరించి, సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు.
వ్యవసాయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విభజించిన ప్లాట్స్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఎలా ఇస్తున్నారో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ క్షేత్రంలో బి పి టీ రైస్ వేరైటీ సాగు జరుగుతున్నట్లు కూడా వివరించారు. ఈ విద్యా సందర్శన ద్వారా విద్యార్థులు వ్యవసాయం పై ప్రాయోగిక అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ సందర్శనకు అనుమతి ఇచ్చి, విద్యార్థులను ప్రోత్సహించిన అగ్రికల్చర్ టీంకు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నేరస్తుల గుండెల్లో రైళ్లు

- బాపట్ల జిల్లాలో భారీ స్థాయిలో 'కార్డన్ అండ్ సెర్చ్'
- 210 మంది పోలీసులతో ముమ్మర తనిఖీలు.. 94 వాహనాలు సీజ్



బాపట్ల, ఏప్రిల్ 16 బాపట్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేర నియంత్రణే లక్ష్యంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదే శాల మేరకు పోలీసులు గురువారం భారీ స్థాయిలో 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహించారు. రేపల్లె, బాపట్ల, చీరాల సబ్ డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన ఈ దాడుల్లో మొత్తం 210 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మందూరు గ్రామంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 90 మంది పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 52 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, ఒక కారును సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. చీరాల వన్ టౌన్ పరిధిలోని విజిలిపేటలో డీఎస్పీ ఎం.డి. మోయిన్ పర్యవేక్షణలో 100 మంది సిబ్బంది ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇక్కడ 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి ఆదేశాల మేరకు పర్చూరులోని ఇందిరా కాలనీలో మార్టూరు రూరల్ సీఐ బి. నాగభూషణం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. అక్కడ 13 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే 112 నంబర్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## తెలుగుజాతి నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం.




పెదనందిపాడు, ఏప్రిల్ 16 ( తెలుగుజాతి నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం తెలుగు నాట సంస్కరణలకు ఆద్యులు, తొలి వితంతు వివాహాన్ని జరిపించిన ధీరుడు, తొలి తెలుగు నాటక ప్రదర్శన చేసిన గొప్ప వ్యక్తి, తెలుగు సాహిత్యాన్ని వాడుక భాషలోనికి తెచ్చిన మహనీయుడు, తెలుగులో తొలి నవల రచయిత, తెలుగు జాతి నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారి జీవితం ప్రజలందరికీ ఆదర్శనీయమని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. నవీన సమాజానికి బాటలు వేసిన గొప్ప సంఘ సంస్కర్త, రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు 178 వ జయంతి సందర్భంగా ఈరోజు పెదనందిపాడు శాఖా గ్రంథాలయం నందు ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించుట జరిగినది. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని మూఢనమ్మకాలపై పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు గారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకులు డి శివ నాగేశ్వరరావు, కన్నెగంటి నాగరాజు, జె సురేష్, జి మంజుల , ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



గుంటూరు ఏప్రిల్ 16 ( రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 17వ తేదీన మంగళగిరి సి.కె.కన్వె న్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న నేప థ్యంలో ఏర్పాట్లను గురు వారం జిల్లా కలెక్టర్ సి.ఎం సాయికాంత్ వర్మ , జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, ఏ ఎస్పీ ఏ.టి.వి రవి కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి. రమణ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, డీటీసీ సీతారామిరెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, మంగళగిరి తహసీల్దార్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీని ఆశ్చర్యపరిచిన మయాంక్ యాదవ్




క్రికెట్ మైదానంలో పోటీ ఎంత తీవ్రంగా ఉన్నా, ఆటగాళ్ల మధ్య ఉండే గౌరవం ఆటకు అసలైన అందాన్ని తెస్తుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా బుధవారం రాత్రి ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో అటువంటి ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ యువ ప్లేయర్ చేసిన ఒక పని, విరాట్ కోహ్లీని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్నో సూపర్ జెయింట్స్ నిర్దేశించిన 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి విరాట్ కోహ్లీ (49 పరుగులు, 34 బంతులు) అద్భుతమైన పునాది వేశారు. తన క్లాసిక్ షాట్లతో చిన్నస్వామి స్టేడియాన్ని హోరెత్తించిన కోహ్లీ, కేవలం ఒక పరుగు దూరంలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నారు. అయితే, ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకున్న తర్వాత, మైదానంలో ఆటగాళ్లందరూ ఒకరినొకరు అభినందించుకుంటున్న సమయంలో ఒక విశేషం జరిగింది. లక్నోకు చెందిన ఒక యువ ఫాస్ట్ బౌలర్ (వార్తల ప్రకారం మయాంక్ యాదవ్ లేదా యువ పేసర్ మయుక్ చౌదరి) విరాట్ కోహ్లీ దగ్గరికి వెళ్లి, ఆయన పట్ల ఎంతో వినయాన్ని ప్రదర్శించారు. కోహ్లీని ఒక లెజెండ్‌గా భావించే ఆ యువ బౌలర్, కోహ్లీ దగ్గరికి వచ్చి ఆయన ఆశీర్వాదం తీసుకున్నట్లుగా ప్రవర్తించడమే కాకుండా, వికెట్ల మధ్య కోహ్లీ వేగం మరియు ఫిట్‌నెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి కోహ్లీ కాసేపు ఆశ్చర్యపోయినా, వెంటనే ఆ యువ ఆటగాడిని ఆత్మీయంగా హత్తుకుని మెచ్చుకున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ చీలమండ గాయంతో ఇబ్బంది పడుతున్నట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఆయన ఈ మ్యాచ్‌లో 'ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్'గా బరిలోకి దిగారు. ఫీల్డింగ్ చేయకపోయినా, బ్యాటింగ్ సమయంలో ఆయన క్రీజులో పరిగెత్తిన తీరు చూస్తుంటే ఎక్కడా గాయం లక్షణాలు కనిపించలేదు. ఆ యువ బౌలర్ కూడా ఇదే విషయాన్ని కోహ్లీతో చర్చిస్తూ, "మీ ఎనర్జీ లెవల్స్ చూస్తుంటే మాకే ఆశ్చర్యంగా ఉంది" అని అన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ బౌలర్లు రసిక్ సలాం (4/24), భువనేశ్వర్ కుమార్ (3/27) అద్భుత ప్రదర్శనతో లక్నోను 146 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం కోహ్లీ 49 పరుగులతో మెరవగా, చివర్లో రజత్ పాటిదార్ (27), జితేష్ శర్మ (23) మెరుపులు మెరిపించి ఆర్‌సీబీకి సునాయాస విజయాన్ని అందించారు. కేవలం 15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు, తమ రన్ రేట్‌ను భారీగా మెరుగుపరుచుకుని టేబుల్ టాపర్‌గా నిలిచింది.

# సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌కు ధోనీ దూరం!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ లీగ్‌లో ఏకంగా 5 సార్లు ట్రోఫీ ని గెలుచుకొని..మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీగా నిలిచింది. కానీ, గత రెండు సీజన్లుగా చెన్నై సూపర్ కింగ్స్ లీగ్ దశలో మ్యాచ్ గెలిచేందుకే తీవ్రంగా శ్రమిస్తోంది. కొన్ని సందర్భాల్లో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుభాగన ఉండి ట్రోల్స్ కు గురవుతోంది. అయితే చెన్నై గెలుపులోనూ ధోనీ ఉండగా.. ఇప్పుడు టీమ్‌లో ధోనీ లేకపోవడమే జట్టు వైఫల్యానికి ప్రధాన కారణమని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ సీజన్‌లో గాయం కారణంగా రెండు వారాల పాటు దూరమైన మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. లేకపోవడం చెన్నై టీమ్ వైఫల్యానికి కారణంగా తెలుస్తోంది. దీంతో ధోనీ ఎప్పుడొస్తాడని సీఎస్కే టీమ్ సహా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే శనివారం ఏప్రిల్ 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న మ్యాచ్‌లో ధోనీ ఆడబోతున్నాడనే వార్తలు వచ్చాయి. కానీ, ఈ మ్యాచ్‌కు కూడా ధోనీ అందుబాటులో ఉండడం లేదని సమాచారం. సీఎస్కే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే ఐపీఎల్ 2026 మ్యాచ్‌లో అందుబాటులో ఉంటాడని తాజా సమాచారం. పిక్క కండరాల గాయం కారణంగా ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. ధోనీ లేకుండా చెన్నై ఆడిన మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 3 ఓటములతో సతమతమవుతోంది. అయితే సీఎస్కే తరువాతి మ్యాచ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఏప్రిల్ 18న జరగనుంది. అయినా కూడా ఏప్రిల్ 23న ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం.. సీఎస్కే వర్గాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌కు దగ్గరగా ఉన్నాడు. 2011 వన్డే ప్రపంచ కప్ టైటిల్‌ను భారత్‌కు అందించిన వాంఖడే మైదానంలో జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఐదు మ్యాచ్‌లలో రెండు విజయాలతో సీఎస్కే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇటీవలే కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో మ్యాచ్‌కు ముందు, ధోనీ సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీతో కలిసి శిక్షణ తీసుకున్నాడు. కానీ, అతను మైదానంలోకి రాలేదు. అదే విధంగా స్పిన్నర్ నూర్ అహ్మద్‌తో కలిసి ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు.సంజు సామ్సన్ సీఎస్కే తరఫున వికెట్ కీపర్-బ్యాటర్ గా ఉన్నాడు. ధోనీ తిరిగి వచ్చిన తర్వాత, శాంసన్ స్పెషలిస్ట్ బ్యాటర్‌గా ఆడతాడని, ధోనీ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపడతాడని భావిస్తున్నారు. అంతేకాకుండా మాజీ సీఎస్‌కే కెప్టెన్‌ను కేవలం బ్యాటింగ్ కోసమే బరిలోకి దించే ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించుకునే అవకాశం కూడా ఉంది.

# బీసీసీఐకి ఫిర్యాదు చేసిన చెన్నై సూపర్ కింగ్స్!




ఐపీఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఉండే వైరం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైదానంలో ఆటగాళ్ల మధ్య ఉండే పోటీ, మైదానం బయట అభిమానుల మధ్య ఉండే సోషల్ మీడియా వార్ ఎప్పుడూ హాట్ టాపిక్‌గానే ఉంటుంది. అయితే, ఇప్పుడు ఈ వివాదం సరికొత్త స్థాయికి చేరుకుంది. మైదానం దాటి ఏకంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి గడప తొక్కింది. బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్ సందర్భంగా ఆర్‌సీబీ ప్రదర్శించిన ఒక పాటపై సీఎస్‌కే మేనేజ్‌మెంట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారికంగా ఫిర్యాదు చేసింది. నివేదికల ప్రకారం, చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ మరియు సీఎస్‌కే తలపడిన సమయంలో, స్టేడియం స్పీకర్లలో ఒక వ్యంగ్య గీతాన్ని ప్లే చేశారు. అందులో దక్షిణ భారత ఆహార పదార్థాలైన 'దోశ-ఇడ్లీ'లను ప్రస్తావిస్తూ చెన్నై జట్టును, అక్కడి సంస్కృతిని తక్కువ చేసి చూపేలా పదప్రయోగాలు ఉన్నాయని సీఎస్‌కే వాదిస్తోంది. ఇది కేవలం క్రీడా స్ఫూర్తిని దెబ్బతీయడమే కాకుండా, ఒక ప్రాంతీయతను హేళన చేసేలా ఉందని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తన ఫిర్యాదులో పేర్కొంది. సాధారణంగా ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో జట్ల మధ్య 'బ్రాంటర్' (సరదా ఏడిపించుకోవడం) సహజం. కానీ, ఈసారి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ హద్దులు దాటిందని సీఎస్‌కే ప్రతినిధులు భావిస్తున్నారు. "ప్రతి జట్టుకు ఒక గౌరవం ఉంటుంది. ఆహారపు అలవాట్లు లేదా ప్రాంతీయ భాషలను ఉద్దేశించి వ్యంగ్యంగా పాటలు రూపొందించి స్టేడియంలో ప్లే చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇది అభిమానుల మధ్య ఘర్షణలకు దారితీసే ప్రమాదం ఉంది" అని సీఎస్‌కే తన లేఖలో స్పష్టం చేసింది.ఈ ఫిర్యాదును అందుకున్న బీసీసీఐ వర్గాలు దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చాయి. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం.. ఏ ఫ్రాంచైజీ కూడా ఇతర జట్ల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించకూడదు. స్టేడియంలో ప్లే చేసే కంటెంట్ మరియు పాటలపై నియంత్రణ ఉండాలని, దీనిపై ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ వివరణ కోరతామని బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ వార్త బయటకు రావడంతో సోషల్ మీడియా వేదికగా ఇరు జట్ల అభిమానుల మధ్య యుద్ధం మొదలైంది. సీఎస్‌కే అభిమానులు 'బెంగళూరు మేనేజ్‌మెంట్ సంస్కృతి ఇదేనా?' అని ప్రశ్నిస్తుంటే, ఆర్‌సీబీ ఫ్యాన్స్ మాత్రం 'అది కేవలం సరదా కోసం చేసిన పని, దీనిని ఇంత పెద్దది చేయాల్సిన అవసరం లేదు' అని కౌంటర్ ఇస్తున్నారు. గతంలో కూడా కోహ్లీ-ధోనీ అభిమానుల మధ్య జరిగిన వివాదాలు ఇప్పుడు ఈ 'దోశ-ఇడ్లీ' గొడవతో మళ్లీ రాజుకున్నాయి.

# ముకుల్ చౌదరికి కృనాల్ పాండ్యా వార్నింగ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ గెలుపొంది.. ఐపీఎల్ పాయింట్ల పట్టికలో తొలిస్థానానికి ఎగబాకింది. అయితే ఈ మ్యాచ్ జరుగుతున్న తొలి ఇన్నింగ్స్ అనగా లక్నో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదం జరిగింది. లక్నో బ్యాటర్ ముకుల్ చౌదరితో ఆర్సీబీ లెగ్ స్పిన్నర్ కృనాల్ పాండ్యా మధ్య వివాదం చెలరేగింది. కృనాల్ పాండ్యా బౌలింగ్‌లో ముకుల్ చౌదరి ఓ పవర్ ఫుల్ షాట్ కొట్టగా.. అదే సమయంలో వారిద్దరి మధ్య మాటలు జారినట్లు తెలుస్తోంది. అయితే కెమెరాలో ఆర్సీబీ స్పిన్నర్ కృనాల్ పాండ్యా కోపంతో అరుస్తున్నట్లు చూపించారు. కానీ, వారిద్దరి మధ్య ఏం జరిగిందనే విషయం తెలియరాలేదు. అయితే పిచ్‌లో ఉండే వికెట్ మైక్స్ వారి మాటలను రికార్డు చేశాయి. బౌండరీ తర్వాత కృనాల్ పాండ్యా స్లెడ్జింగ్‌కు పాల్పడినట్లు తెలిసింది. ముకుల్ చౌదరి మొదట కొట్టిన భారీ షాట్ తర్వాత.. కృనాల్ పాండ్యా ఆ బ్యాటర్‌ను స్లెడ్జింగ్ చేస్తూ, మరోసారి అదే షాక్ ఆడమని సవాలు విసిరాడు. క్రీజ్‌లో మానసిక ఒత్తిడిని కలిగించే ప్రయత్నంలో, పాండ్యా తర్వాతి బంతినే కొట్టమని చౌదరిని స్పష్టంగా సవాలు చేశాడు. అదే విధంగా తన తర్వాతి బాల్‌లో కూడా బౌండరీతో ముకుల్ అలరించాడు. ఆ షాట్ తర్వాత ముకుల్ పాండ్యాతో నేరుగా కళ్ళలోకి చూస్తూ, తాను సవాలును స్వీకరించానని చెప్పాడు. తన తర్వాతి ఓవర్‌లో బ్యాటర్ వికెట్ తీస్తానని పాండ్యా శపథం చేయడంతో ఈ వాగ్వాదం కొనసాగింది. టీ20 క్రికెట్ మ్యాచ్ టెన్షన్ వాతావరణంలో స్లెడ్జింగ్ లేదా ఇరు టీమ్స్ సవాళ్లు సాధరణమైనా.. అయితే అందుకు కొంత హద్దు ఉంది. ప్రస్తుతం వీరిద్దరి వాగ్వాదం ఇప్పుడు ఐపీఎల్ నిర్వహణ అధికారుల వద్దకు చేరింది. క్రికెట్ స్ఫూర్తిని కాపాడేందుకు ఆటగాళ్ల ప్రవర్తన మరియు మైదానంలో దూకుడుకు సంబంధించి ఐపీఎల్ పాలక మండలి కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తుంది. పరిస్థితి శారీరక ఘర్షణగా మారకుండా నివారించడానికి, స్టేడియంలో ఉన్న అంపైర్లు ఆటగాళ్లను నిశితంగా గమనిస్తూ కనిపించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి మ్యాచ్ రిఫరీ నుండి వచ్చే ఏవైనా తదుపరి నివేదికల వల్ల, సంబంధిత ఆటగాళ్లకు జరిమానాలు లేదా అధికారిక హెచ్చరికలు విధించే అవకాశం ఉంది.

## వరల్డ్ టైటిల్ రేసులో వైశాలి



చెస్ ప్రపంచంలో భారత యువ కెరటం వైశాలి రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన మహిళల కాండిడేట్స్ టోర్నమెంట్ 2026లో విజేతగా నిలిచి ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం జూ వెన్‌జున్‌తో తలపడే అవకాశాన్ని దక్కించుకుంది. ఆఖరి రౌండ్లో రష్యా క్రీడాకారిణి కటెరినా లగ్నోపై అద్భుత విజయం సాధించిన వైశాలి రమేష్ బాబు.. మొత్తం 14 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ప్లే-ఆఫ్స్ అవసరం లేకుండానే ఆమెను విజేతగా ప్రకటించారు. టోర్నీ ఆరంభంలో తక్కువ రేటింగ్ కలిగిన క్రీడాకారిణిగా బరిలోకి దిగిన వైశాలి, అసాధారణ ప్రతిభను కనబరిచింది. చివరి రౌండ్ మొదలయ్యే సమయానికి ఆరుగురు క్రీడాకారిణులు రేసులో ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే వైశాలి తన ప్రత్యర్థి లగ్నోను తెలివిగా ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో ఆమె తన రేటింగ్‌ను 26 పాయింట్ల వరకు పెంచుకోవడమే కాకుండా, తన కెరీర్‌లో అత్యుత్తమ మైలురాయిని చేరుకుంది. మరోవైపు బిబిసార అసౌబాయేవా తన చివరి గేమ్‌లో దివ్య దేశ్‌ముఖ్‌తో డ్రా చేసుకుని రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఝూ జిన్నర్, అలెగ్జాండ్రా గోర్యాచ్కినా సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. వైశాలి గెలుపుపై భారత చదరంగ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. "వైశాలి అద్భుతమైన సన్నద్ధతను, పట్టుదలను ప్రదర్శించింది. కష్టాలను ఎదుర్కొని విజయాన్ని అందుకుంది.

# రోజుకు ఒక్కసారి బ్రష్ చేస్తే దంతాలకు నష్టమే.. ఎందుకంటే..?



రోజంతా అలసటతో రాత్రి దంతాలను బ్రష్ చేయడం చాలా మందికి భారంగా అనిపిస్తుంది. కానీ నిజానికి రోజుకు ఒక్కసారి మాత్రమే బ్రష్ చేయడం వల్ల దంత ఆరోగ్యానికి, మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఉదయం బ్రష్ చేయడం వల్ల నోరు తాజాగా ఉండి రోజంతా శుభ్రంగా ఉంటుంది. అయితే రాత్రి నిద్రకు ముందు బ్రష్ చేయడం దంతాలను మరింత రక్షిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు. రాత్రి సమయంలో లాలాజలం (ఖ్రీఱజ్మ) ఉత్పత్తి తగ్గిపోతుంది. ఇది బ్యాక్టీరియాతో పోరాడే సహజ రక్షణ వ్యవస్థ. నిద్రపోతున్నప్పుడు నోరు చాలా సేపు నిశ్చలంగా ఉంటుంది. ఈ సమయంలో ఆహార అవశేషాలు లేదా బ్యాక్టీరియా మిగిలి ఉంటే అవి దంతాలకు నష్టం కలిగించే అవకాశం ఎక్కువ. అందుకే డెంటిస్టులు రాత్రి బ్రషింగ్ చాలా ముఖ్యమని చెబుతున్నారు.

**దంత క్షయం, చిగుళ్ల సమస్యలు..**

రోజంతా తిన్న ఆహారం, చక్కెర, బ్యాక్టీరియా కలిసి దంతాలపై ఒక పొరలా పేరుకుంటాయి. రాత్రి బ్రష్ చేయకపోతే అవి గంటల తరబడి అలాగే ఉంటాయి. లాలాజలం తక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా వేగంగా పెరిగి ఆమ్లాలను (ఖఎఱసం) ఉత్పత్తి చేస్తాయి. ఇవి దంతాల ఎనామెల్‌ను దెబ్బతీసి కావిటీస్ (దంత క్షయం), గమ్ (చిగుళ్ల) సమస్యలకు దారితీస్తాయి. రాత్రి బ్రష్ చేయకపోవడం వల్ల దంతాలు క్షయం ఏర్పడడం, గమ్ వ్యాధులు, దుర్వాసన (బ్యాడ్ బ్రెత్) వంటి సమస్యలు వస్తాయి. ప్లాక్ గట్టిపడి టార్టార్‌గా మారితే దాన్ని తొలగించడానికి డాక్టర్ సహాయం అవసరం అవుతుంది. ఇంకా ప్రమాదకరంగా నోరులోని బ్యాక్టీరియా రక్తంలోకి చేరి ఇతర ఇన్ఫెక్షన్లకు కూడా కారణమవుతాయి.

**రాత్రి పూట కూడా బ్రష్ చేస్తే..**

ఇక రాత్రి బ్రష్ చేయడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. రాత్రి బ్రష్ చేయడం ద్వారా రోజంతా పేరుకున్న మలినాలను తొలగించి దంతాలకు విశ్రాంతి పొందవచ్చు. ఇది కొన్ని నిమిషాల పని అయినా దీని ప్రయోజనం చాలా పెద్దది. బ్రషింగ్‌తో పాటు ఫ్లోసింగ్ చేయడం వల్ల బ్రష్ చేరని చోట్ల కూడా శుభ్రం అవుతుంది. కేవలం బ్రష్ చేయడం మాత్రమే కాకుండా, యాంటీ బ్యాక్టీరియల్ మౌత్‌వాష్ ఉపయోగించడం, నాలుక శుభ్రం చేయడం కూడా మంచిది. ఇవి బ్యాక్టీరియా సంఖ్యను తగ్గించి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఒక్కరోజు బ్రష్ చేయకపోతే పెద్ద సమస్యగా అనిపించకపోవచ్చు. కానీ ఇది అలవాటుగా మారితే క్రమంగా నష్టం పెరుగుతుంది

రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం, రాత్రి ఫ్లోసింగ్ చేయడం వంటి అలవాట్లు జీవితాంతం దంత ఆరోగ్యాన్ని కాపాడతాయి. రాత్రి బ్రష్ చేయడం చిన్న అలవాటే అయినా, దీని ప్రభావం ఆరోగ్యంపై చాలా పెద్దది. దీన్ని నిర్లక్ష్యం చేయకుండా రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.



# మళ్లీ పెరిగిన గోల్డ్ రేట్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు త్వరలో కుదుటపడతాయన్న అంచనాల నడుమ భారత్‌లో బంగారం ధరల్లో నేడూ పెరుగుదల కనిపిస్తోంది. త్వరలో యుద్ధం ముగుస్తుందన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనతో కమోడిటీ మార్కెట్స్‌లో లోహాలకు డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (ఏప్రిల్ 16) ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర స్వల్పంగా పెరిగి రూ. 1,55,570కు చేరింది. 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర కూడా కొద్దిగా ఎగబాకి రూ. 1,42,600కు చేరుకుంది. కిలో వెండి ప్రస్తుతం రూ. 2.75 లక్షల వద్ద కొనసాగుతోంది. విజయవాడలో ఇదే రేట్స్ కొనసాగుతున్నాయి.

ఇతర ప్రధాన నగరాల్లో కూడా నేడు బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,56,660గా ఉంది. ముంబైలో రూ. 1,55,570గా, ఢిల్లీలో రూ. 1,55,720గా ఉంది. చెన్నైలో ఆర్నమెంటల్ బంగారం ధర రూ. 1,43,600గా ముంబైలో రూ. 1,42,600గా, ఢిల్లీలో రూ. 1,42,750గా ఉంది. దేశంలో కిలో వెండి ధర రూ. 2.75 లక్షల వద్ద తచ్చాడుతోంది. నిన్నటితో పోలిస్తే ధరలు స్థిరంగా ఉన్నాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ 24 క్యారెట్ల బంగారం 4,833 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 80 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# తరచూ తీవ్రమైన అలసటగా అనిపిస్తుందా..



ఇటీవలి కాలంలో ఎందుకింత అలసటగా ఉంది? అనే ప్రశ్న చాలా మందిని వేధిస్తోంది. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ సమస్య మరింత పెరిగింది. తక్కువ శక్తి స్థాయిలు లేదా నిరంతర అలసట ఆరోగ్యం, పనితీరు రెండింటిపైనా ప్రభావం చూపుతాయి. దీని వల్ల ఏకాగ్రత తగ్గిపోవడం, పనుల్లో పనితీరు పడిపోవడం జరుగుతుంది. అలాగే దీర్ఘకాలిక అలసట ఒత్తిడి, ఆందోళనలకు దారితీస్తుంది. ఇమ్యూనిటీ కూడా బలహీనపడే అవకాశం ఉంటుంది. అసలు అలసటగా ఎందుకు అనిపిస్తుంది.. దీనికి గల కారణాల గురించి వైద్యులు వివరాలను తెలియజేస్తున్నారు.

**వాతావరణ మార్పులు..**

వాతావరణ మార్పులు శరీర శక్తి స్థాయిలను ప్రభావితం చేస్తాయి. మేఘావృతమైన వాతావరణం, అధిక ఆర్ద్రత (హ్టబఎఱఛీఎ), ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పులు సర్కేడియన్ రిథమ్, హార్మోన్ సమతుల్యాన్ని దెబ్బతీస్తాయి. చలికాలంలో శరీరం వేడి నిలుపుకోవడానికి ఎక్కువ శక్తిని వినియోగిస్తే, వేడి, తేమ ఎక్కువగా ఉన్నప్పుడు అలసట, నిస్సత్తువ పెరుగుతాయి. అలాగే అకస్మిక వాతావరణ మార్పుల కారణంగా కూడా అలసటగా అనిపిస్తుందని చెప్పవచ్చు. కొన్ని రోజులు వేడి, వెంటనే చల్లని గాలి, మళ్లీ తేమగా ఉండడం.. ఇలా వాతావరణం మారుతూ ఉంటే శరీరం దానికి సరిపోయేలా పనిచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో శరీరం ఎక్కువగా శ్రమపడటంతో అలసటగా అనిపిస్తుంది. నిద్రలో అంతరాయం వల్ల కూడా అలసటగా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. వాతావరణ మార్పులు నిద్ర నాణ్యతపై ప్రభావం చూపుతాయి. రాత్రిళ్లు వేడి లేదా ఉష్ణోగ్రత మార్పుల వల్ల నిద్ర సరిగ్గా పడకపోవచ్చు. నిద్ర పూర్తిగా లేకపోతే ఉదయం లేవగానే అలసట కొనసాగుతుంది. అలాగే వేడి, తేమ ప్రభావం కూడా అలసటపై ప్రభావం చూపిస్తాయి. ఇంట్లో ఉన్నా కూడా బయట వాతావరణానికి అనుగుణంగా శరీరం స్పందిస్తుంది. చిన్న పనులు కూడా ఎక్కువ శ్రమగా అనిపించడం, త్వరగా అలసిపోవడం జరుగుతుంది.

**శరీరం ద్రవాలను కోల్పోవడం..**

ఇక వాతావరణం అనుకూలంగా లేకపోతే బయటకు వెళ్లడం, వ్యాయామం చేయడం తగ్గిపోతుంది. ఎక్కువసేపు కూర్చోవడం లేదా నిద్రించడం అలవాటవుతుంది. ఈ మార్పులు శరీరాన్ని మరింత మందగింపజేస్తాయి. అదే విధంగా డీహైడ్రేషన్ (ద్రవాల లోపం) కూడా అలసటకు ఒక కారణం. వేసవికాలం కాకపోతే చాలా మంది నీరు తక్కువగా తాగుతారు. కానీ వాతావరణ మార్పుల వల్ల శరీరం ద్రవాలను కోల్పోతూనే ఉంటుంది. స్వల్ప డీహైడ్రేషన్ కూడా అలసటకు కారణమవుతుంది. అలాగే మేఘావృతమైన వాతావరణం, తేమ గాలి, నిరంతర మార్పులు మనసుపై కూడా ప్రభావం చూపుతాయి. మూడ్ తగ్గితే, దానికి అనుగుణంగా శక్తి స్థాయిలు కూడా తగ్గిపోతాయి. ఈవిధంగా వాతావరణ మార్పులు, తక్కువ శక్తి స్థాయిలు కలిసి ఒక అలసట చక్రాన్ని సృష్టిస్తాయి. ఇది అసాధారణం కాదు.. శరీరం పరిసరాలకు స్పందిస్తోంది,

అంతే. కాబట్టి రోజువారీ అలవాట్లను స్థిరంగా ఉంచడం ముఖ్యం. సమయానికి భోజనం చేయడం, సరిపడా నిద్రపోవడం, తగినంత నీరు తాగడం, రోజూ కొంత శారీరక కదలిక చేయడం అవసరం.

# అనిల్ అంబానీకి దక్కని ఊరట..




న్యూఢిల్లీ, ఏప్రిల్ 16: ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం అనిల్ అంబానీ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది. 'ఇది డబ్బును పక్కదారి పట్టించిన కేసు. మేము ఈ దశలో ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలనుకోవడం లేదు. మీకు చట్టపరమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయి' అని బెంచ్ పేర్కొంది. బ్యాంకులు ఇచ్చిన షోకాజ్ నోటీసులపై హైకోర్టు సింగిల్ బడ్జి బెంచ్ వద్ద వాదనలు వినిపించుకోవడానికి అనిల్ అంబానీకి అనుమతినిచ్చింది. ఈ ప్రక్రియను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని హైకోర్టుకు సూచించింది. లోక్‌సభ స్థానాల పునర్విభజన వల్ల ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024 మాస్టర్ డైరెక్షన్స్ నిబంధనల ప్రకారం.. అనిల్ అంబానీ, రిలయన్స్ కమ్యూనికేషన్స్ రుణ ఖాతాలను బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్, ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్‌లు 'మోసపూరితమైనవి'గా వర్గీకరించాయి. అనిల్‌తో పాటు రిలయన్స్ కమ్యూనికేషన్స్‌పై చర్యలకు సిద్ధం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే అనిల్ అంబానీ 2025లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. అనిల్ అంబానీ వాదనలు విన్న హైకోర్టు సింగిల్ జడ్జి.. బ్యాంకుల నిర్ణయంపై 'స్టే' విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బ్యాంకులు హైకోర్టు డివిజన్ బెంచ్ ముందుకు వెళ్లాయి. బ్యాంకులు వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. బ్యాంకులు తమ విచారణ ప్రక్రియను కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.



# 60 రోజుల పాటు జంక్ ఫుడ్‌ను మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!

జీబఅని ఖీశీశీస। జంక్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మందికి తెలుసు. అయితే దాన్ని పూర్తిగా 60 రోజుల పాటు మానేస్తే శరీరంలో కనిపించని లోతైన మార్పులు జరుగుతాయి. ప్రాసెస్ చేసిన స్నాక్స్, అధిక చక్కెర ఉన్న పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్‌ను ఆపేసినప్పుడు శరీరం దెబ్బతిన్న వ్యవస్థలను మళ్లీ సరిచేసుకోవడం ప్రారంభిస్తుంది. తాజా పరిశోధనలు తెలిపిన ప్రకారం కొద్ది రోజులపాటు జంక్ ఫుడ్‌కు విరామం వల్ల ఆకలి నియంత్రణ, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం, మెటబాలిజం మెరుగుపడటానికి దోహదం చేస్తుందని వెల్లడైంది. మొదట కొన్ని వారాలు శుద్ధి దశలా ఉండగా, తర్వాత శక్తి స్థిరంగా మారుతుంది. 60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేస్తే శరీరంలో ఎటువంటి మార్పులు జరుగుతాయో వైద్యులు వివరిస్తున్నారు.

ూసజవతీఱంవఎవత్ం అతిగా తినడం తగ్గుతుంది..

60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేయడం వల్ల ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. జంక్ ఫుడ్ వల్ల ఆకలి నియంత్రణ దెబ్బతింటుంది. దీనివల్ల ఎక్కువగా తినే అలవాటు ఏర్పడుతుంది. అయితే 60 రోజుల పాటు దాన్ని మానేస్తే లెప్టిన్, ఘ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు సరిగా పనిచేయడం ప్రారంభిస్తాయి. దాంతో తృప్తి భావం సరిగ్గా తెలుస్తుంది. అలాగే కాలరీలు సహజంగా తగ్గుతాయి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గిస్తే రోజువారీ క్యాలరీలు కూడా ఆటోమేటిక్‌గా తగ్గుతాయి. దాంతో బరువు తగ్గడం, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండడం, శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. జంక్‌ఫుడ్ మానేయడం వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యం మెరుగుపడుతుంది. జంక్ ఫుడ్ గట్‌లో బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. దాన్ని మానేస్తే గట్ లైనింగ్ మళ్లీ బలపడుతుంది, మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభంగా మారుతుంది. అంతేకాకుండా శరీర మెటబాలిజం మెరుగవుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించడం వల్ల మెటబాలిజం సరిగా పనిచేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన శక్తి సమర్థంగా ఉత్పత్తి అవుతుంది.

మెదడు పనితీరుకు..


ఇక జంక్ ఫుడ్ మానేయడం వల్ల మెదడు పనితీరు కూడా మెరుగవుతుంది. జంక్ ఫుడ్ మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది మెమొరీ, ఆకలి నియంత్రణపై ప్రభావం చూపుతుంది. 60 రోజుల తర్వాత మెదడు మళ్లీ సరిగా స్పందించడం ప్రారంభించి, ఫోకస్ పెరుగుతుంది, అనవసరమైనవి తినాలనే కోరికలు తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గుతుంది. జంక్ ఫుడ్ వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది గుండె జబ్బులు, ఇతర సమస్యలకు దారి తీస్తుంది. రెండు నెలలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, చర్మం మెరుగుపడటం, ఉబ్బరం తగ్గడం, కీళ్ల నొప్పులు తగ్గడం వంటి ప్రయోజనాలు కనిపిస్తాయి. 60 రోజులు జంక్ ఫుడ్ మానేయడం కొంచెం కష్టంగా అనిపించినా, శరీరం చాలా త్వరగా ధన్యవాదాలు చెబుతుందని, బయట కనిపించే మార్పుల కంటే లోపల జరిగే మార్పులే ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనవని నిపుణులు తెలియజేస్తున్నారు.

## సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ..ఏక్‌దిన్




స్టార్ బ్యూటీ సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న చిత్రం 'ఏక్ దిన్'. అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హీరోయిన్ (సాయి పల్లవి) ఇందులో ఒక అరుదైన వ్యాధితో బాధపడుతుంటుంది. అయితే తనను ప్రేమించిన హీరో (జునైద్) అమెతో ఒక్కరోజు అయిన ప్రేమతో గడపాలని కోరుకుంటాడు. అయితే ఆ ఒక్క రోజు వారి జీవితాలను ఎలా మార్చేసింది అనేది కథాంశం. తెలుగులో ఈ చిత్రం ఒక రోజు అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా.. అమీర్ ఖాన్, మన్సూర్ ఖాన్, అపర్ణ పురోహిత్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నాడు. సాయి పల్లవి హిందీలో నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి.

## స్వయంభూ నుంచి రారా ధీవర పాట ప్రోమో విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రాగా, ఇప్పుడు ఈ చిత్రం మ్యూజికల్ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ఈ సినిమాలోని మొదటి పాట 'రా రా ధీవర' పాటకి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ పాటను ఈరోజు సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. ఒక యోధుడి స్ఫూర్తిని చాటిచెప్పే విధంగా సాగే ఈ గీతం ప్రేక్షకులను ఆకట్టుకోనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.




# కురుప్పలో త్రిషను ఒప్పించా

**దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి**

నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' . తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్ట్ వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు.

తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు.


'ఈ చిత్రానికి నేను పూర్తిస్థాయిలో వర్క్ చేయగలనని అనుకోవడం లేదు. పైగా సినిమా షూటింగ్ మొదలైంది. ఇప్పుడేం చేద్దాం' అని ఆయన అంటుంటే నాకు బాధ కలిగింది. అప్పటికే ఓ పాట అత్యవసరం కావడంతో.. సాయి అభ్యంకర్‌ను తీసుకున్నా' అని తెలిపారు.

## ఎట్టా ఎట్టా' సాంగ్ వచ్చేసింది!




అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' (మ్యూజిక్) వీడియో సాంగ్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. భాస్కరభట్ల ఈ పాటకు సాహిత్యం అందించగా.. థమన్, ఎస్ శ్రీ కృష్ణ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు.సాహిత్యంకిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# సందీప్ కిషన్ పవర్‌పేట




'పవర్ పేట'సినిమాపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది. కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక్ డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఇప్పుడు అనౌన్స్‌మెంట్ వచ్చింది.




## రమేశ్‌బాబు తనయుడు తెరంగ్రేటం

జయకృష్ణ హీరోగా శ్రీనివాసమంగాపురం మంగ లేకపోతే తిరుపతి వదిలివెళ్లే ప్రసక్తే లేదు అంటున్నాడు శ్రీను. ఎంతగానో ప్రేమించిన మంగ తనది కాదు అని తెలిసిన క్షణం శ్రీను ఏ నిర్ణయం తీసుకున్నాడో తెలియాలంటే 'శ్రీనివాస మంగాపురం' చూడాల్సిందే. సూపర్‌స్టార్ కృష్ణ మనవడు, మహేశ్‌బాబు సోదరురుడ రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా పరిచయం అవుతున్న చిత్రమిది. రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ భూపతి దర్శకుడు. అగ్ర నిర్మాత సి.అశ్వనీదత్ సమర్పణలో... చందమామ కథలు పిక్చర్స్ పతాకంపై పి.కిరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా టీజర్‌ని ప్రముఖ కథానాయకుడు మహేశ్‌బాబు సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. 'ఈ క్షణం ఇప్పటికిప్పుడు నీకేమనిపిస్తుంది... నేనస్సలు నీ ఫ్రెండ్ లిస్ట్‌లో ఉన్నానా?' అంటూ కథానాయకుడు అడగ్గా, టాప్ టెన్‌లో ఉంటావులే... అంటూ కథానాయిక ఇచ్చే సమాధానంతో టీజర్ మొదలవుతుంది.




Edited, Printed, Published and Owned By DOCTOR.VAKKALA VENKATA SWAMY , and Printed at VVRSUK GRAPHICS OFFSET PROCESS AND PRINTERS, H.No. 1-9-208, Julywada, Hanamkonda, Dist. Warangal Urban - 506001, Telangana., and Published at H.No. 1-9-208, Julywada, Hanamkonda, Dist. Warangal Urban - 506001, Telangana. Editor: DOCTOR.VAKKALA VENKATA SWAMY, RNI.No. TELTEL/2021/80389, Cell No.9502203214 , E-mail Id :vvrsuk18@gmail.com.